

జాతిపిత అనిచెప్పుకోవడానికి కేసీఆర్‌కు సిగ్గుండాలి: కడియం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




చైర్మన్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు: పంచుమర్తి


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 365 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 శుక్రవారం 20-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### అవసరమైన ఎకో సిస్టమ్ ను

## అక్కడ క్రియేట్ చేయాల్సి ఉంది


### కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

ఒకే పార్టీ.. విరుద్ధ తీర్మానాలు

అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరిన పాణ్యం ఎమ్మెల్యే

క్లస్టర్ యూనివర్శిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి

వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్



కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని మిగతా 2లో

### అన్ని శాఖల సమన్వయంతో

## ఈ ప్రణాళికలకు రూపం ఇచ్చాం

### ఉప్పాడ మత్స్యకారులకు గుడ్ న్యూస్

ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు

గత ఏడాది అక్టోబర్ 9న కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించామన్నారు.

తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతులలో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారులు జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరం అయిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చామని పవన్ కల్యాణ్ చెప్పారు



ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపం ఇచ్చామని ఆయన తెలిపారు. మిగతా 2లో

### ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ



- హైవేలపై ట్రామా సెంటర్ల ఏర్పాటు: సత్యకుమార్
- హైవేలపై ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
- శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, ముప్పిడి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లోని 50 పడకల ఆసుపత్రులను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. మిగతా 2లో

### బొత్స గారూ... మీకు చీజ్‌కు,

## నెయ్యికి తేడా తెలియదా?

బొత్స సీడ్స్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటున్నారు.. వైసీపీ నేతలపై అచ్చెన్నాయుడు ఫైర్

హెరిటేజ్ సంస్థ నోటీసులు ఇచ్చినా బుద్ధి మార్చుకోవడం లేదు: బొత్సపై అచ్చెన్న ఫైర్

విజిల్స్ వేస్తూ మండలిలో హంగామా చేసిన వైసీపీ సభ్యులు

చీజ్ ప్యాకెట్ చూపిస్తూ నెయ్యి అంటున్నారని బొత్సపై అచ్చెన్న మండిపాటు

సాక్షి, భారతి సిమెంట్స్ ద్వారా జగన్ ప్రజల సొమ్ము దోచుకున్నారని ఆరోపణ

మండలిలో హెరిటేజ్‌పై వైసీపీ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి అచ్చెన్నాయుడు



హెరిటేజ్ సంస్థపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. చీజ్ ప్యాకెట్లు చేతిలో పట్టుకుని, వాటిని నెయ్యి అని చూపిస్తూ ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, వైసీపీ నేతలకు కనీస అవగాహన ఉందా అని శాసనమండలిలో నిలదీశారు. మండలిలో వైసీపీ సభ్యుల తీరు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉందని ఆయన విమర్శించారు. మిగతా 2లో

### బాబు మీటింగ్ అంటే..

## 25000 పెన్షన్లు కట్

### మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే ఆయనే:

### రైతులకు గిట్టుబాటు ధర లేదు.. ఎంఎస్‌పీ లేదు...

### తల్లికివందనంలో మోసమే..

### 2024-25 బడ్జెట్‌లో 60 లక్షలే

### ఈ ఏడాది కూడా తల్లికివందనం పథకంలో భారీగా కోత

మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే సీఎం చంద్రబాబు అవుతారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.

బడ్జెట్ లో పచ్చి అబద్ధాలు, చంద్రబాబు భజన మాత్రమే ఉందన్నారు.

సీఎం చంద్రబాబు హయాంలో ప్రచారం పీక్‌లో ఉంటుందని, పని తక్కువ అని ఎద్దేవా చేశారు.

జీడీపీ జీఎస్డీపీ పై చంద్రబాబు తప్పుడు లెక్కలు చెబుతున్నారని విమర్శించారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోయినా వాటిని అమలు చేశానని చంద్రబాబు చెబుతున్నారని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆదాయాన్ని చూస్తే 9.64 శాతం పురోగతి ఉందని, రాష్ట్రాన్ని చూసుకుంటే 1.97 శాతం ఉందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారు

అన్ని రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రం దిగువన 23 రాష్ట్రాల్లో దిగువన ఉన్నామని పేర్కొన్నారు.

వృద్ధి రేటు మాత్రం దూసుకుపోతున్నామని సీఎం చంద్రబాబు చెబుతున్నారని, 2024-25లో 11.75 శాతంతో దూసుకుపోతున్నామని, దేశమంతా కేవలం 9.8 శాతమేనని సీఎం చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

2025-26 రాష్ట్రంలో 10.75 శాతంతో దూసుకుపోతున్నానమని, దేశమంతా 8 శాతమే మాత్రమే ఉందని చంద్రబాబు చెబుతున్నారని తెలిపారు.

మహిళకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు.

ఎన్ని సిలిండర్లు ఇచ్చారు?.



2025-26 రాష్ట్రంలో 10.75 శాతంతో దూసుకుపోతున్నానమని, దేశమంతా 8 శాతమే మాత్రమే ఉందని చంద్రబాబు చెబుతున్నారని తెలిపారు. 9.64 శాతం ఆదాయాలు గ్రోత్ రేట్ నమోదు చేస్తే కేంద్రం.. జీడీపీ గ్రోత్ రేట్ 8 శాతం, 2024లో 9.8 శాతం చూపిస్తోందన్నారు. 1.99 శాతం చంద్రబాబు నమోదు చేస్తావుంటే ఏరకంగా జీఎస్‌డీపీ వృద్ధి రేటు 11.5 శాతం, 10.75 శాతం నమోదు అవుతుందని, ఎవరి చెవులో పువ్వులు పెడుతున్నారని జగన్ విమర్శించారు.

మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే సీఎం చంద్రబాబు అవుతారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ లో పచ్చి అబద్ధాలు, చంద్రబాబు భజన మాత్రమే ఉందన్నారు. మిగతా 2లో

### ఆ ఒక్కటి తప్పు... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను



- బెయిల్ పై జైలు నుంచి విడుదలైన అంబటి రాంబాబు
- జైలులో బాత్రూంలో జారిపడటం మినహా తనకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని వ్యాఖ్య
- తనను చంద్రబాబు, లోకేశ్ టార్గెట్ చేశారని తీవ్ర ఆరోపణలు

రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలైన మిగతా 2లో

### ప్రపంచంలో మరే దేశానికీ సాధ్యం కాని పని భారత్ చేసి చూపించింది

యూపీఐ వ్యవస్థపై ఫ్రాన్స్ అధ్యక్షుడి ప్రశంసల జల్లు

140 కోట్ల మంది పౌరులకు డిజిటల్ గుర్తింపు కల్పించిందని వ్యాఖ్య

జైపూర్ లో ప్రధాని మోదీతో యూపీఐ అనుభవాన్ని ప్రస్తావించిన మాక్రాన్



భారతదేశానికి చెందిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) వ్యవస్థను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కొనియాడారు. 140 కోట్ల మంది పౌరులకు డిజిటల్ గుర్తింపును కల్పిస్తూ భారత్ నిర్మించిన మిగతా 2లో

### భారత్‌కు వచ్చిన ప్రతిసారి మార్పు చూసి ఆశ్చర్యపోతున్నా

భారత్‌లో వేగవంతమైన మార్పును చూస్తున్నానన్న సుందర్ పిచాయ్

విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడినన్న సుందర్ పిచాయ్

ఇప్పుడు అదే విశాఖలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోందని వెల్లడి





తాను భారతదేశంలో సందర్శించిన ప్రతిసారి, వేగవంతమైన మార్పును చూసి ఆశ్చర్యపోతున్నానని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ అన్నారు. తన తాజా భారత సందర్శన కూడా అందుకు భిన్నమేమీ కాదని, మిగతా 2లో

### 'చంద్రబాబు బండారం బయటపడుతుందనే భయంతోనే'



- ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధం., హెరిటేజ్‌కు బోలేబాబాకు ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని తాము చర్చకు కోరితే కూటమి నేతల ఎందుకు భయపడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు.
- ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధంపై చర్చకు సిద్ధమని బయట చెప్పుకునే నేతలు.. మండలిలో చర్చకు రమ్మంటే భయపడుతున్నారన్నారు.

ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు ఉన్న సంబంధం., హెరిటేజ్‌కు బోలేబాబాకు ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని మిగతా 2లో

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 22,407 ఉద్యోగాల కల్పన

ప్రాజెక్టుల పురోగతిపై ఇకపై ప్రతినెలా సమీక్షించనున్న ముఖ్యమంత్రి

విశాఖలో దేశంలోనే అత్యుత్తమంగా 'భారత్ మండపం' నిర్మాణం

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఆమోదం పొందిన ప్రతీ ప్రాజెక్టు వేగంగా కార్యరూపం దాల్చాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు.

ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,407 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

### 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు సీఎం

## చంద్రబాబు ఆమోదం

### ప్రాజెక్టుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష

### పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి

### 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రాతిపదిక కావాలి

విశాఖలో నిర్మించ తలపెట్టిన 'భారత్ మండపం' దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా, ఒక ఐకానిక్‌గా నిలిచిపోవాలని ఆకాంక్షించారు.



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా 2లో

### శరవేగంగా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు భూ సేకరణ



- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూమిని సేకరిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు
- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.
- రాజధాని లోని ట్రంక్ రోడ్స్ మౌలిక సదుపాయాలు , ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్, వివిధ సంస్థల ద్వారా 40,847 కోట్లు సమకూర్చామని చెప్పారు.

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూమిని సేకరిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మిగతా 2లో

# శీర్షిక మహాశివరాత్రి





మునిజనంబులు, దేవగణంబులు
పొగడగ ఒంటికి తోలుచుట్టి నుదుట
విభూతి ధరించి నిరాడంబరంగా
నిష్కల్మషంగా బతకడం లో
అర్థం,పరామార్థముందని
గ్రహించి నడవాలిని చెప్పకనే చెప్పిన మోక్ష ప్రదాత..!
స్త్రీశక్తివిశిష్టతను తెలియచెప్పేందుకు
అర్ధనారీశ్వర రూపంలో అవతరించి
ఆచరణలోనూ, ఆలోచనలోనూ
కర్మలలోను, ఒకటిగా చెరిసగముగా
ఉండాలని చెప్పిన ఓ వరప్రదాత..!
ప్రపంచ మేలు కోసము కాలకూటం
విషాన్ని గళంలో దాచిన గరళ కంఠుడా..!
మంగళానికే మంగళకరుడైన దేవ
అందుకో అందుకో మా వందనాలు..!
దివి నుండిపెద్దశబ్దం చేసుకుంటూ
వస్తున్న గంగమ్మను పుడమి
ముక్కలు కాకుండా జటాజూటాల
నుండి భువికి దింపిన గంగాధర..!
మంగళానికే మంగళకరుడైన దేవ
అందుకో అందుకో మా మంగళహారతులు..!
లింగోద్భవం జరిగిన మహాశివరాత్రి
పర్వదినాన శివుని ఆశీస్సులు మీకు,
మీ కుటుంబ సభ్యులకు ఉండాలని
కోరుకుంటూ..
మహాశివరాత్రి శుభాకాంక్షలు 2026
శ్రీమతి మంజుల పత్తిపాటి(కవయిత్రి)
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

## పోచమ్మ తల్లి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే....







**మోటాకొండూరు ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలోని అబిద్ నగర్ గ్రామంలో బుధవారం నాడు నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం పనులకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## బ్రహ్మనిజానికి వ్యతిరేకంగా పోరాడిన చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం యువత పునరంకితం కావాలి






మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు....

**ఆలేరు ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** భారతదేశంలోని హిందూ బ్రాహ్మణి జానికి వ్యతిరేకంగా చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని కులం, మతం, ప్రాంతీయ తత్వంతో రాజకీయాలు చేస్తున్న రాజకీయ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటలో ఆదర్శ యూత్ సభ్యులు నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు ఆయన హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన చత్రపతి శివాజీ మహారాజ్ విదేశీ ముస్లింలపై, స్వదేశీ ముస్లింలతో కలిసి పోరాడి విజయం సాధించారని గుర్తు చేశారు. చత్రపతి శివాజీ మహారాజు పట్టాభిషేకం సందర్భంగా నాటి బ్రాహ్మణిజం చేసిన వికృత చేష్టలకు ఆయన కోపోద్రికులై బ్రాహ్మణుడి తల నరికారని వివరించారు. నాటినుండి బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా ఆయన జరిపిన పోరాటాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. చత్రపతి శివాజీ మహారాజ్ ను ఒక మత నాయకునిగా ప్రచారం చేసుకుంటున్నా వారి నుండి చత్రపతి శివాజీ మహారాజును రక్షించుకొని సర్వమత రాజ్యం కోసం ఆయన చేసిన కృషిని ముందుకు తీసుకువెళ్లేందుకు నేటి యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదర్శ యువజన సంఘం సభ్యులు, ప్రజలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజు లౌకిక దృక్పథం గల గొప్ప పరిపాలకుడు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఛత్రపతి శివాజీ మహారాజు భారత చరిత్రలో గొప్ప యోధుడు, పరిపాలకుడు అని సౌత్ క్యాంపస్ మాజీ ప్రిన్సిపల్ డా.కవిత తోరణ్ అన్నారు.ఆయన జయంతి సందర్భంగా సౌత్ క్యాంపస్ లో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ శివాజీ పరి పాలనలో మత సహనం ముఖ్య లక్షణంగా కనిపిస్తుంది అన్నారు.శివాజీ తన రాజ్యంలో హిందువులతో పాటు ముస్లింలకు కూడా సమాన గౌరవం ఇచ్చాడనీ,ఆయన సైన్యంలో ముస్లిం సైనికులు, అధికారులు పనిచేసినట్లు చరిత్ర చెబుతుంది అన్నారు.మసీదులు, దర్గాలు ధ్వంసం చేయవద్దని సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లు కూడా ప్రస్తావనలు ఉన్నాయి అన్నారు. శివాజీ యుద్ధాలు మతపరమైనవి కాకుండా రాజకీయమైనవి అని అన్నారు.ఆయన మొఘల్ సామ్రాజ్యం, బీజాపూర్, ఇతర రాజ్యాలతో పోరాడింది స్వతంత్ర రాజ్యం స్థాపన కోసం అని తెలిపారు. అందువల్ల ఆయనను ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడిన వాడిగా కాకుండా స్వరాజ్య స్థాపకుడిగా చూడటం సరైనది అన్నారు. విద్యార్థులు చరిత్రను సరైన కోణంలో చదవాలని పిలుపునిచ్చారు. శివాజీ పరిపాలనలో ప్రజల సంక్షేమం, న్యాయం, భద్రతకు ప్రాధాన్యం ఇచ్చాడనీ,అందుకే ఆయన భారతదేశ చరిత్రలో ఆదర్శ పరిపాలకుడిగా నిలిచాడనీ గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా. సునీత, ఖజూతీశీ డా. సరిత పిట్ల, అధ్యాపకులు డా. నారాయణ, డా. నర్సయ్య జూనియర్ అసిస్టెంట్ విశ్వ భరత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో జిల్లా జైలు ఆకస్మిక తనిఖీ

ఖైదీల సమస్యలపై నేరుగా ఆరా ఉచిత న్యాయ సహాయంపై అవగాహన



**మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 19. అఖండ భూమి న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలు, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకత్వంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి.ఇందిరా గురువారం జిల్లా జైలు, మహబూబ్‌నగర్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీల హక్కుల పరిరక్షణ, ఉచిత న్యాయ సహాయం అమలుపై సమీక్షించేందుకు ఈ సందర్శన చేపట్టినట్లు తెలిపారు. సందర్శనలో భాగంగా ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడిన కార్యదర్శి, వారి వ్యక్తిగత సమస్యలు, కేసుల పురోగతి, కుటుంబ సభ్యులతో సంబంధాలు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విచారణలో ఉన్న ఖైదీల కేసులు ఆలస్యం కాకుండా వేగవంతం చేయాలని, అవసరమైన చోట వెంటనే న్యాయవాదులను నియమించి సహాయం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉన్నదని, న్యాయ సేవల చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలని ఖైదీలకు అవగాహన కల్పించారు. జైలులో పరిశుభ్రత, ఖైదీలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగునీరు, వైద్య సేవలు, నివాస గదుల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఖైదీలకు తక్షణ వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలు వాతావరణం మరింత మానవీయంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఖైదీల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఖైదీల హక్కుల పరిరక్షణలో న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కార్యదర్శి స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే భయపడకుండా పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్, పారా లీగల్ వాలంటీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాగి-జొన్న పల్లె జావలతో మరియు ఆర్గానిక్ పంటలతో ప్రజా ఆరోగ్యానికి సంరక్షణ

- పల్లెల్లో ఆర్గానిక్ పంటలకు, ఆహార నిలువలకు ప్రోత్సాహం
- సంపూర్ణ ఆరోగ్యానికి దివ్యఔషదం ఆర్గానిక్ పంటలే
- ప్రజల్లో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించిన "పోతిరెడ్డి"




**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర్‌లోని పల్లెజావ దుకాణంలో లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి చిరుధాన్యాలు, ఆర్గానిక్ ఆహారపు అలవాట్లు గురించి స్థానిక ప్రజలకు రైతులకు వివరణాత్మక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా. మన పల్లెల్లో రాగి,జొన్న, గోధుమలు సులభంగా పండతాయని,కాఫీ లేదా టీ కాకుండా రాగి,జొన్న వంటి చిరుధాన్యాలతో తయారుచేసిన జావలతో షుగర్,బిపి లాంటి అనారోగ్య సమస్యలు తగ్గుముఖం పట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని,జీర్ణవ్యవస్థ ప్రక్రియ బలంగా ఉంటుందని,రోగనిరోధక శక్తి పెరుగుతుందని చిరు ధాన్యాల విలువలను తెలియజేశారు. రసాయనకి ఎరువులతో విషపూరితంగా మారిన మహారాణి కాకుండా కెమికల్స్ లేని ఆర్గానిక్ ఆహారపు అలవాట్లను అలవర్చుకొని జీవన ప్రక్రియను మెరుగుపరచుకోవాలని ఇది ఆర్థికంగా కూడా పండించే రైతాంగానికి లాభదాయకమని రైతులకు,యువతకు పిలుపునిచ్చారు.భద్రాద్రి జిల్లాలో మన మండలంలో ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు పెరిగితే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరి ఆరోగ్యం అద్భుతంగా మెరుగుపడుతుందని,ఆర్గానిక్ జావ దుకాణాల ఏర్పాటు ఎక్కువగా ఉంటే మన రైతులు,పిల్లలు,చుట్టూ ప్రజానీకం అందరికీ మేలు చేకూరుతుందని, ఈ బాధ్యతాయుతమైన కార్యక్రమాన్ని అనునిత్యం ప్రజల్లో అవగాహన కల్పించడానికి మా వంతు తోడ్పాటు కల్పించేలా రైతులందరి సమిష్టి కృషితో అన్నివేళలా ముందుంటామని తెలిపారు.

# చత్రపతి శివాజీ రూపొందించిన బాటలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..

సిపీఎం ఆధ్వర్యంలో ఘనంగా బహుజనుల రాజు చత్రపతి శివాజీ జయంతి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది దానిలో భాగంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ వీరోచిత పోరాటం చేశాడని అన్నారు ఆ పోరాటంలో శివాజీ కూడా కుల వివక్షకు గురయ్యాడని ఆయన పట్టాభిషేకానికి పీష్వా బ్రాహ్మణులు ముందుకు రాకపోవడంతో కలకత్తా నుండి గంగాభట్ అనే బ్రాహ్మణుని పిలిపించి శివాజీ ఉన్న బరువు గల బంగారం ఇస్తేనే పట్టాభిషేకం చేస్తామని అనడంతో బంగారం ఇచ్చిన కూడా కాలి బొటన వేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశారని గుర్తు చేశారు. అంతటి శివాజీ మహారాజ్ నే వివక్షకు గురిచేసిన చరిత్ర పీస్వా బ్రాహ్మణులదని అన్నారు శివాజీ చేసిన పోరాటం అణచివేయబడ్డ ప్రజల కోసం, మరాఠా సామ్రాజ్య కోసం చేశారని కేవలం ఒక మతం కోసం కాదని అన్నారు ఆయన సైన్యంలో సర్వ సైన్యాధ్యక్షులుగా ముస్లింలను నియమించారని అది అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు . శివాజీ పోరాటం రాజ్య స్థాపన లక్ష్యమే కానీ మత రాజ్యాన్ని స్థాపించడం కాదని అన్నారు. బహుజనుల ఆరాధ్య స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్ గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు విట్టల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్ నితిన్ సాయి నవీన్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# హామీ అందరికీ ఇచ్చి, మాఫీ కొందరికేనా

చేనేత కార్మికులందరికీ తక్షణమే రుణమాఫీ అమలు చేయాలి.....

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నర్సు డిమాండ్....



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** చేనేత కార్మికులందరికీ రుణమాఫీ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ ప్రాంతాలకు చెందిన వారికి మాత్రమే రుణమాఫీ చేసి, చేతులు దులుపుకోవడం సమంజసం కాదని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి, చేనేత కార్మికులలో ఆశలను కల్పించిందని గుర్తు చేశారు. అనంతరం దాటవేత ధోరణిలో కాలయాపన చేస్తుండడంతో చేనేత కార్మికులు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని చేనేత కమిషనర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించామని గుర్తు చేశారు. చేనేత కార్మికుల ఆందోళనతో దిగివచ్చిన ప్రభుత్వం రుణమాఫీ సంబంధించిన 33 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేసిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జాప్యం జరగడంతో మళ్లీ కార్మికులు నిరాహార దీక్షలు చేపట్టారని చెప్పారు. చేనేత కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షల ఫలితంగా రుణమాఫీని కేవలం మున్సిపాలిటీల పరిధిలోని కార్యక్రమం మాత్రమే చేస్తామని ప్రకటించి, ఎన్నికల లబ్ధి కోసం ప్రభుత్వం ప్రకటించి, చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజస్మని ప్రశ్నించారు. పర్వత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి వెంటనే రుణమాఫీ అమలు చేసి, నేతన్న భరోసా, నేతన్న భీమా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే చేనేత కార్మికులను సమీకరించి, పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు ముషం సత్యనారాయణ, శ్రీనివాస్, స్వామి, ఎలగందుల సిద్దులు, కూరపాటి బిక్షపతి, ఎలగందుల అంబదాసు, గుండు సావిత్రమ్మ, ముషం కవిత, తదితరులు పాల్గొన్నారు.

# రాయన్నపేట గ్రామానికి రహదారి మోక్షం కల్పించాలి

ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేకు పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేసిన ఆదివాసీలు



**మణుగూరు, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల పరిధి మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన గ్రామం రాయన్నపేటకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో గురువారం ఆదివాసీలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.డి నాసర్ పాషా మాట్లాడుతూ...రాయన్నపేట ఆదివాసి గ్రామానికి సంబంధించి మణుగూరు రైల్వే స్టేషన్ నుండి కాలిబాట ఉన్నదని వాహనాల రాకపోకులకు చాలా ఇబ్బంది అవుతోందని వర్షాకాలంలో వీరి కష్టాలు చెప్పలేనంత కష్టంగా ఉంటుందని,నడక కూడా ఇబ్బంది అవుతొందన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో రహదారి నిర్మాణానికి ఐటీడీఏ భద్రాచలం వారు 30 లక్షలు నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేసి దాదాపుగా సంవత్సరం పైగా దాటిందని రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని మరలా ఎమ్మెల్యే భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ తో మాట్లాడి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు.అదేవిధంగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం,త్రాగునీటి వసతి కల్పించాలని కూడా వేడుకున్నారు.రానున్న వేసవి నేపథ్యంలో ఇతర ఆదివాసి గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అలాగే రహదారి విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేని కోరినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏనిక బాలకృష్ణ,రాయన్నపేట గ్రామ పెద్దలు గుండి భీమా,కుంజా రమేష్,కుంజా కుమార్వవన్, కిషోర్, దేవేందర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన

- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాచలం మేజర్ సర్పంచ్ పూనెం కృష్ణ, ఐటిడిఎ పిఓ శ్రీ రాహుల్...



**భద్రాచలం, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం మండలంలోని అశోక్ నగర్ కొత్త కాలనీ,ఆదర్శ నగర్ కాలనీ,జిసిసి ఆఫీస్ దగ్గర పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాచలం మేజర్ సర్పంచ్ పూనెం కృష్ణ, ఐటిడిఎ పిఓ శ్రీ రాహుల్.8వ వార్డు మెంబర్ పెద్దినేని లక్ష్మీ,14వ వార్డు మెంబర్ అనుముల అశోక్,జిసిసి వారి అధ్వర్యంలో రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణలను 14వ వార్డు మెంబర్ అశోక్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు...

# చిన్నవార్వాల్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**గండీడ్. ఫిబ్రవరి 19. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి శివాజీ చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ శివాజీ మహారాజ్ జీవిత విశేషాలను స్మరించారు. 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని శివనేరి కోటలో షాజీ భోంస్లే, జిజియాబాయి దంపతులకు జన్మించిన శివాజీ మహారాజ్ చిన్ననాటి నుంచే ధైర్యసాహసాలు, దేశభక్తి గుణాలతో వెలుగొందారని పేర్కొన్నారు. మొఘల్ సామ్రాజ్యం, గోల్కొండ సుల్తానేట్, బీజాపూర్ సుల్తానేట్‌లపై పోరాటం చేసి మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. అనేక కోటలను స్వాధీనం చేసుకుని



శక్తివంతమైన నావికాదళాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సమగ్ర రక్షణ వ్యవస్థను నిర్మించారని తెలిపారు. 1674లో రాయఘడ్ కోటలో ఛత్రపతిగా పట్టాభిషేకం పొందిన శివాజీ మహారాజ్ ధైర్యం, మతసామరస్యం, ప్రజాహిత దృక్పథంతో పరిపాలన సాగించి ఆదర్శ నాయకుడిగా నిలిచారని కొనియాడారు. నిస్వార్థ సేవ, అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు ఎం. వెంకట్ రాములు, పగిడ్యాల బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, భాస్కర్ రెడ్డి, కొండమోని పవన్ కుమార్, చిట్యాల కృష్ణ, దాసరి వెంకటేష్, సి.హెచ్. కృష్ణ, ఎన్. హన్మంతు, కె. రవి, శ్రీహరి, కె. నితీష్, భాను, హన్మంత్, సాయిరాం, చెన్నయ్య, శివ, మహేష్, రమేష్, పవన్, కేశవులు తదితరులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి భూమిపూజ ఘనంగా





**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 19. (అఖండ భూమి న్యూస్) :** పాలక మండల పరిధిలోని గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు తొలి అడుగుగా భూమిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనూష సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులు అర్పించారు. గ్రామంలో దేశభక్తి, స్వాభిమాన స్ఫూర్తిని మరింత బలపర్చాలనే లక్ష్యంతో విగ్రహ ప్రతిష్ఠాపనకు శ్రీకారం చుట్టడం విశేషం. భారత చరిత్రలో అపార వీరత్వం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ ఆశయాలను గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం, పరిపాలనలో చూపిన దూరదృష్టి, సామాజిక న్యాయంపై కలిగిన కట్టుబాటు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. గ్రామాభివృద్ధి, సమాజ ఐక్యత కోసం యువత ముందుండాలని పిలుపునిచ్చారు. వేద మంత్రోచ్చారణల నడుమ పురోహితులు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమ స్థలాన్ని పూలతో అలంకరించి, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామ మహిళలు హారతులు పట్టి కార్యక్రమానికి ప్రత్యేక శోభ చేకూర్చారు. యువకులు శివాజీ మహారాజ్ జయజయధ్వానాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష సతీష్ రెడ్డి మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ జీవితం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశభక్తి, ధర్మనిరతిని, స్వాభిమానాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తయిన అనంతరం ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపన ద్వారా యువతలో చరిత్ర పట్ల అవగాహన పెంపొందడంతో పాటు, సామాజిక చైతన్యం మరింత బలపడుతుందనే ఆశాభావాన్ని గ్రామస్థులు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముకుందం, కే. తిరుపతయ్య, హెచ్. మహేందర్, జి.కే. చెన్నయ్య, ఆనందం, యాదయ్య, అనంతయ్య, మాసయ్య, పెంటయ్య, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాషా పరిరక్షణ మనందరి బాధ్యత

## ఉషాబాల సంచిక పోస్టల్ ఆవిష్కరణ ఎంపీడీఓ రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసులు, ఇంచార్జి ఉడుముల శ్రీనివాసరెడ్డి.

## కథలు, కవితలు, సాహిత్యం ద్వారా భాషాభివృద్ధి సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య





**త్రిపురాంతకం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ శరత్ చంద్ర ఎడిటర్ ఇన్ చీఫ్, ఉషాబాల సంచిక. సారథ్యంలో ప్రముఖ రచయిత, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ జి.రాజ్ కుమార్, ఎపిఓ సుజాత, క్లస్టర్ పంచాయతీ సెక్రటరీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు, ఇంచార్జి ఉడుముల శ్రీనివాసరెడ్డి, శంకర రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు ఏడుకొండలు, పేతురు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు, స్థానిక గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్ తదితరులు చేతుల మీదగా ఉషాబాల రంగవల్లులు దిద్దుకొని శ్రీ పరాభవ నామ ఉగాదికి తొలి సంచిక విడుదల కానుందని తెలుపుతూ ఉషాబాల సంచిక పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్త నాసరయ్య మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలోని విద్యార్థిని, విద్యార్థులందరూ సృజనాత్మకంగా అలోచించి కథలు, కవితలు, సాహిత్య అంశాలను వెలికితీసి మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకురావాలని, తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీరు రాసే ప్రతి కథ, కవిత, సాహిత్య అంశాలు ఉషాబాల సంచికలో వెలువడుతాయని, ఈ పక్ష పత్రిక మీ ఇంటికి, మీ పాఠశాల, కళాశాలకు పోస్టల్ ద్వారా అందజేస్తామని, ప్రతి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల చేత కథలు రాపించి పత్రికకు పంపించవలసినదిగా తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురం మండల స్థాయి వక్తృత్వ పోటీలు




**మార్కాపురం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లాలోని మార్కాపురం మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికలు) మార్కాపురం వేదికగా జన విజ్ఞాన వేదిక మార్కాపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వక్తృత్వ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం మార్కాపురం మండల శాఖ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం మండల యం.ఇ.ఓ రామ్ దాస్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికలు) మార్కాపురం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రేణుక పాల్గొని సందేశాలు ఇచ్చారు.ఈ వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు నీకు నచ్చిన దేశ నాయకుడు,ప్లాస్టిక్ కాలుష్యం నివారణలు,ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి,నీకు నచ్చిన శాస్త్రవేత్త,నేటి విద్యా విధానం వంటి అంశాలపై ప్రభావవంతమైన ప్రసంగాలు చేశారు.ఈ పోటీలకు జడ్జీలుగా కె. ఫ్రాన్సిస్ కొండయ్య వ్యవహరించి విద్యార్థుల ప్రసంగాలను నిష్పక్షపాతంగా మూల్యాంకనం చేశారు. దీనిలోని భాగంగా మార్కాపురం మండల మొదటి బహుమతి - డి. సాయి గోపి చంద్ - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - గజ్జల కొండ, రెండవ బహుమతి బి. లక్ష్మీ దుర్గా - వాసవి స్కూల్ - మార్కాపురం మరియు మూడవ బహుమతి పి. సంజన వాసవి స్కూల్ - మార్కాపురం వారు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె టి సి పాపారాయుడు, మార్కాపురం జిల్లా అధ్యక్షులు ముండ్ల సజీవ రాజు, జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ అడ్వకేట్ అశోక్ నాయక్ మరియు మిత్ర బృందం అధ్యక్షతన జరిగింది.వక్తలు మాట్లాడుతూ, ఇలాంటి వక్తృత్వ పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, శాస్త్రీయ దృక్పథం మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని జన విజ్ఞాన వేదిక మార్కాపురం మండల శాఖ నాయకులు పేర్కొన్నారు.

# శుభాల రంజాన్ మాసానికి స్వాగతం,పవిత్ర మాసం సద్దుద్దేశాన్ని చాటిచెబుదాం,

## తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** శుభాల రంజాన్ మాసానికి స్వాగతం చెబుదాం... ఈ పవిత్ర రంజాన్ మాస సద్దుద్దేశాన్ని యావత్తు సమాజానికి చాటిచెబుదామని తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి పిలుపునిచ్చారు. రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో ఆయన తన సందేశాన్ని వ్యక్తంచేశారు. రంజాన్ మాసంలో ముస్లింలు పాటించే ఉపవాస దీక్ష ఉద్దేశం పేదోడి ఆకలి బాధను అర్థంచేసుకొనేందుకేనని ఆయన పేర్కొన్నారు. పేదోడి ఆకలి తీర్చి రంజాన్ మాసంలో పాటించే శాంతియుత జీవన విధానం మిగితా పదకొండు మాసాలు పాటించేలా ప్రేరేపించడమే ఈ పవిత్ర మాసం ఉద్దేశమని ఆయన వెల్లడించారు. ఈ సందేశాన్ని ప్రతి ఒక్క ముస్లిం యావత్తు సమాజంలో బలంగా తీసుకెళ్లి మన దేశ భిన్నత్వంలో ఏకత్వం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. మంచి సందేశాన్ని పాటించడమే కాదు వాటిని యావత్తు సమాజానికి తెలియజేస్తేనే సమసమాజ లక్ష్యం, ఆకలి లేని రాజ్యం, శాంతియుత జీవన విధాన సమాజం ఏర్పాటుకు కారణమవుతుందని ఆయన వెల్లడించారు.


# పూర్వ విద్యార్థి నేనావత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు కామంట్రీ బాక్సులు అందజేత

## మార్కాపురం జిల్లా అడ్వకేట్ నేనావత్ అశోక్ నాయక్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** ఏపీ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ లో గురువారం రోజు పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పెన్నులు ప్యాడ్లు కామంట్రరి బాక్సులు ఉచితంగా ఇచ్చిన పూర్వ విద్యార్థి.. నేనావత్ అశోక్ నాయక్.. అడ్వకేట్..ఎస్టీ హాస్టల్ నందు గతంలో అశోక్ నాయక్ అనే నేను చదువుకున్నాను ఇప్పుడు ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు మరియు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది అన్నారు.

# చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి బుట్టగరగకు అంకురార్పణ



**ఆలమూరు, ఫిబ్రవరి 19(అఖండ భూమి న్యూస్):** ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులు కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా పేరుగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి జాతర ఉత్సవాలకు దేవస్థానం అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు. ప్రతీఏటా పాల్గుణ శుద్ధ విదియ నాడు అమ్మవారిని బుట్టగరగ రూపంలో అలంకరించి చుట్టపక్కల గ్రామాల్లో గ్రామోత్సవం జరపడం ఆనవాయితీ. దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆలయ చైర్మన్ వీరి అప్పారావు ఆధ్వర్యంలో తాటాకులతో అల్లిన బుట్టగరగను వేపమాలలు, పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. మార్చి 2 వరకు మండలంలో అన్ని గ్రామాల్లో ఈ ఊరేగింపు ఉత్సవం జరగనుంది. ఈ నెల 20 నుంచి 12రోజుల పాటు ఉత్సవం నిర్వహిస్తారు. మార్చి 17న పెద్ద జాగరణ, 18న తీర్థం, 19న ఉగాది వేడుకలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 17 వరకు నెలరోజుల పాటు తీర్థం జరుగుతుందని ఈవో తెలిపారు. ఉత్సవానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వీర్రాజు చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరి అప్పారావు, దొమ్మేటి రామకృష్ణ, వైట్ల శేషుబాబు, గన్ని చిన్నబ్బు, వైట్ల గంగరాజు, వాక గోవిందరాజు, పలువురు గ్రామ పెద్దలు, ఆసాధులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా.



**ఆలమూరు, ఫిబ్రవరి 19(అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబు బుధవారం విడుదలయ్యారు.కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో సాయంత్రం 5 గంటలకు జైలు అధికారులు విడుదల చేశారు.అనంతరం అంబటి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంటికి వెళ్లారు.దీంతో ఆ ప్రాంతమంతా పూర్తిగా జనసంద్రంగా మారి,అభిమానులతో నిండిపోయింది.జై జగన్, జైజై జగన్, జై అంబటి అంటూ నినాదాలు చేశారు, వైసిపి నాయకులు స్వాగతం పలికారు.అంబటి తప్పు చేయలేదని, ఆయన జైలుకు వెళ్లిన నాటి నుంచి పూర్తి ధైర్యంగా ఉన్నారని జక్కంపూడి రాజా అన్నారు.జక్కంపూడి రాజా ఇంట్లో అంబటి రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, వైసిపి నాయకులు నామాల శ్రీనివాసు,నెల్లి రాజు,సంధిపూడి గ్రామ వైసిపి ప్రెసిడెంట్ తోరాటి గోవిందు,మోదుకూరు సర్పంచ్ పెంటపాటి వెంకన్న, ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,లంకె వెంకటరెడ్డి,కోలా నాని,చల్లా సత్తిబాబు,సామంతుల నాని,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌కు 'సింధు' చేరిక

## ఎస్పీ డి. జానకిను మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హ్యాండ్లర్



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 19. (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేసే దిశగా జిల్లా పోలీస్ శాఖ మరో కీలక అడుగు వేసింది. ప్రత్యేక శిక్షణ పొందిన ఎక్స్‌ప్లోసివ్ గుర్తింపు శునకం 'సింధు'ను జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌కు కేటాయించారు. ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్ పీసీ 2752 కిషోర్ జిల్లా ఎస్పీ డి. జానకిను మర్యాదపూర్వకంగా కలిసి నివేదించారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎనిమిది నెలలపాటు కఠిన శిక్షణ పొందిన సింధు పేలుడు పదార్థాల గుర్తింపులో ప్రత్యేక నైపుణ్యం సంపాదించింది. వివిధ రకాల పేలుడు పదార్థాలను వాసన ద్వారా వేగంగా గుర్తించగల సామర్థ్యంతో పాటు, పెద్ద సభలు, ఉత్సవాలు, ప్రముఖుల పర్యటనలు, అత్యవసర పరిస్థితుల్లో ముందస్తు తనిఖీల్లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉంది. జిల్లాలో జరుగుతున్న ముఖ్య కార్యక్రమాలు, సామాజిక, ధార్మిక వేడుకలు, ప్రజాసమ్మేళనాల సందర్భాల్లో భద్రతా ఏర్పాట్లలో సింధు సేవలు మరింత ఉపయోగకరంగా ఉండనున్నాయి. అనుమానాస్పద వస్తువులు, సంచులు, వాహనాల తనిఖీల్లో సింధు చురుకుగా పనిచేసి పోలీస్ బలగాలకు మద్దతు ఇవ్వనుంది. దీనివల్ల ప్రజల్లో భద్రతాపై విశ్వాసం మరింత బలపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. డాగ్ స్క్వాడ్ బలోపేతం జిల్లా పోలీస్ శాఖ సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా కీలకమని, సాంకేతిక వనరులతో పాటు శిక్షణ పొందిన శునక దళం కూడా సమర్థవంతమైన భద్రతా వ్యవస్థలో భాగమని ఎస్పీ పేర్కొన్నారు. సింధు చేరికతో జిల్లా భద్రతా చర్యలు మరింత పటిష్టంగా అమలవుతాయని, ప్రజల రక్షణలో పోలీస్ శాఖకు అదనపు బలం చేకూరుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌కు సింధు చేరికతో శాంతి భద్రతల పరిరక్షణలో కొత్త ఉత్సాహం నెలకొంది.

# ఆర్థిక సహాయం అందజేసిన : కాసాల జనార్దన్ రెడ్డి...!



**చండూర్ మండల ప్రతినిధి.. కురుపాటి గణేష్ ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన దామెర యాదయ్య కుమారుడు దామెర చంటి గత రెండు మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ తో బాధపడుతున్న చంటి, ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఉప సర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి ఆర్థిక సహాయంగా రూ. 5000 అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసాల యాదగిరి రెడ్డి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు,కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగారెడ్డి, ఇందిరమ్మ గృహ కంటి సభ్యులు వందనపు నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుపాటి నరేష్,8 వ వార్డు సభ్యులు బుషిపాక అంజి,కురుపాటి శివ, పట్ల వెంకన్న, కురుపాటి సాయిలు, తదితరులు పాల్గొన్నారు...

# వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

## మహబూబ్‌నగర్ నగరంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.





**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 19. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని పాలకొండలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ధైర్యం, ధీరత్వం, దేశభక్తి అనే మూడు గుణాల సమ్మేళనమే శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. శివాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శమని వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుకునే దశలోనే భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని సూచించారు. సమయాన్ని వృథా చేసే అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే జీవితంలో ఉన్నత స్థానాలు సాధించగలరని అన్నారు. శివాజీ వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేస్తే ధైర్యసాహసాలు, దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావాలంటే యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేష్, కార్పొరేటర్లు సరస్వతి, శరత్ బాబు, మధుమోహన్, మాజీ కౌన్సిలర్ నరేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, క్రాంతి, సురేందర్, శ్రీశైలం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట లో బాల్క సుమన్ అరెస్ట్ కు నిరసన








**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మునిసిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా జరిగిన అల్లర్ల కేసులో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ గురువారం జగద్గిరిగుట్ట బస్ స్టాప్ చౌరస్తాలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద, జగద్గిరిగుట్ట తాజా మాజీ కార్పొరేటర్ జగన్, ఆదేశాల మేరకు పార్టీ నాయకులు నాని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 126 డివిజన్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, వెంకటేశ్వర స్వామి మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్,మహిళా నాయకురాలు త్రివేణి, బాబు గౌడ్,మెట్ల శ్రీను ఆర్జీకే ప్రెసిడెంట్ అంజి, ప్రభాకర్, శ్రీను, పాపిరెడ్డి, గురువయ్య, పీటర్, సాయి, పి నరేష్ సీనియర్ నాయకులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, తొమ్మిది అంశాలపై విస్తృత చర్చ



**గండీడ్. ఫిబ్రవరి 19. అఖండ భూమి న్యూస్ :** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు మరియు కేంద్ర ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రధాన అంశాలపై గ్రూప్ చర్చలు, ప్రదర్శనలు నిర్వహించారు. గ్రామపంచాయతీల బలోపేతం, ప్రజల భాగస్వామ్యం, పారదర్శక పాలన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న సర్పంచ్‌లను పలు బృందాలుగా విభజించి, పేదరిక నిర్మూలన, ఆరోగ్యం పోషణ, నాణ్యమైన విద్య, తాగునీరు పరిశుభ్రత, మహిళా శిశు సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, సుస్థిర మౌలిక సదుపాయాలు, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై చర్చలు చేపట్టించారు. ప్రతి బృందం తమకు కేటాయించిన అంశంపై గ్రామస్థాయిలో అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రదర్శించారు. గ్రామ అభివృద్ధిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ప్రాముఖ్యతను వివరించిన శిక్షకులు, గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. సర్పంచ్‌లు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను చర్చలో ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెంపొందించుకున్నారు. శిక్షణ కార్యక్రమం సర్పంచ్‌లలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దిశానిర్దేశం కల్పించిందని నిర్వాహకులు తెలిపారు.



# భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన భర్త..! మహిళా పరిస్థితి విషమయం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు పట్టణంలో గురువారం హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది.పట్టణంలోని మద్ది గట్ల రోడ్డులో చిన్నకోట స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న కళ్యాణి (28)పై ఆమె భర్త మల్లికార్జున మద్యం మత్తులో పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు స్థానికులు తెలిపారు.స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల ప్రాంతానికి చెందిన కళ్యాణి,నందికొట్కూరుకు చెందిన మల్లికార్జునతో సుమారు ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది.వీరికి ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబంలో లగ్నపత్రిక శుభ కార్యక్రమం నిర్వహిస్తున్న రోజునే ఈ ఘటన జరగడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది.గురువారం మద్యం సేవించి ఇంటికి వచ్చిన మల్లికార్జున భార్యతో గొడవ పడి ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం.బాధితురాలి కేకలు విని అప్రమత్తమైన స్థానికులు వెంటనే స్పందించి,తీవ్ర గాయాలపాలైన కళ్యాణిని అంబులెన్స్ ద్వారా నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# అమ్మవారి ఆలయాల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ప్రేమపూర్వక ఆహ్వానం..!!

నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిద్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలో శ్రీ శ్రీ.చౌడేశ్వరి దేవి,శ్రీ శ్రీ, గంగమ్మ,శ్రీ శ్రీ.మాతమ్మ అమ్మవారి ఆలయాల గుడి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహోత్సవ కార్యక్రమం జరుగుతున్నది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి పాల్గొనున్నారు.కావున ఈ కార్యక్రమానికి భక్తులు,బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అందరూ తప్పకుండా పాల్గొనవలసిందిగా నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి ప్రేమ పూర్వక ఆహ్వానము తెలియజేశారు.

# మున్సిపల్ చైర్మన్ దంపతులను సన్మానించిన పలువురు



**ఆలేరు ఫిబ్రవరి 19.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నూతన చైర్పర్సన్ ఎన్నికైన బీజేపీ బాలమని భర్తన్ ను గురువారం నాడు ఆలేరు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత, ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళీలు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. పట్టణ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు....

# కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగంపేట్ మండల వివిధ గ్రామలకు ఛెంధీన అర్హులైన 35 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీలంక సర్కారు కీలక నిర్ణయం.. ఎంపీల పెన్షన్లు రద్దు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్);** శ్రీలంక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారం తగ్గించుకునే క్రమంలో ఎంపీల పెన్షన్లను పూర్తిగా రద్దు చేస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదించింది. 225 మంది సభ్యుల్లో 154 మంది దీనికి అనుకూలంగా ఓటేశారు. దీంతో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారితో పాటు మాజీలకు పెన్షన్లు నిలిచిపోనున్నాయి. ఆర్థిక సంక్షోభం వేళ ప్రజాప్రతినిధులు పెన్షన్లు తీసుకోవడం నైతికం కాదని ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే మాజీ అధ్యక్షుల సౌకర్యాలను దిసనాయకే సర్కార్ రద్దు చేసిన విషయం తెలిసిందే.

# 50 అణ్వాయుధ ప్రయోగ లాంచర్ల ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్);** ఉత్తరకొరియా సరికొత్తగా 50 అణ్వాయుధ ప్రయోగ లాంచర్లను ఆవిష్కరించి తన సైనిక శక్తిని చాటుకుంది. వీటి ద్వారా స్వల్ప శ్రేణి అణ్వాయుధ క్షిపణులను ప్రయోగించే అవకాశం ఉంటుంది. ఈ పరిణామాల మధ్య దక్షిణ కొరియా డ్రోన్ల చొరబాటుపై కిమ్ సోదరి కిమ్ యో జోంగ్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఊహించని రీతిలో ప్రతీకారం ఉంటుందని ఆమె హెచ్చరించారు.

# సామాన్యుల అభివృద్దే చత్రపతి శివాజీకి అందించే నిజమైన నివాళులు

ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు....







**గుండాల ఫిబ్రవరి 19.(అఖండభూమి న్యూస్):** వెనకబడిన తరగతుల అభ్యున్నతి కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు రావాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మరిపడిగ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన చత్రపతి శివాజీ మహారాజ్ తన సైన్యం ద్వారా రాజ్యాన్ని ఏర్పాటు చేసి, అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కోలాటంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు, ఉత్సాహభరిత విగ్రహావిష్కరణ కార్యక్రమం గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.....

# పోలీసుల్లో నూతనోత్సాహం.. క్రీడల కోలాహలం

ఘనంగా ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్...

ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి.

33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం













**రంగారెడ్డి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026" శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు,గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు పాల్గొనడం గర్వకారణమని, ఇందులో 300 మంది మహిళా క్రీడాకారులు ఉండటం విశేషమన్నారు. వచ్చే నెల సైబరాబాద్ వేదికగా జరగనున్న "అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం వహిస్తునాదన్నారు. క్రీడాకారులకు వసతులు కల్పించిన టీజీపీఏ అధికారులకు, మైదానాలు సమకూర్చిన సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 31 క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, మహిళలకు 14 ఈవెంట్స్ కేటాయించామని తెలిపారు. జాతీయ స్థాయి విజేతలకు గోల్డ్ మెడల్‌కు రూ. 3 లక్షలు, సిల్వర్‌కు రూ. 2 లక్షలు, బ్రాంజ్‌కు రూ. 1 లక్ష నగదుతో పాటు ఇంక్రిమెంట్లు అందజేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి గారికి క్రీడలపై ఉన్న మక్కువతో మహ్మద్ సిరాజ్,




నిఖత్ జరీన్ వంటి వారిని నేరుగా డీఎస్పీలుగా నియమించడం శాఖకు గర్వకారణమన్నారు. స్పోర్ట్స్ ఐజీ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ అనంతరం అంతర్జాతీయ వేదికలపై రాణించిన పి. కృష్ణారావు, డి. సంజీవ్ కుమార్, గోపాల్ కృష్ణ, ఎం.డి. బాబా, అవెను గోపాల్, ఎస్. జయరాం అర్జున అవార్డు గ్రహీత, కె. లావణ్యలను పతకాలతో సన్మానించారు. ఈ మీట్‌లో జోగులాంబ, చార్మినార్, యాదాద్రి, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి, కాళేశ్వరం జోన్లు, హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, మల్కాజిగిరి కమిషనరేట్లు, టి జి పి ఎస్ -×, టీజీపీఎస్ -××, ఈగిల్ ఫోర్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, సీఐడీ,ఐ.టీ కమ్యూనికేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు టీజీపిఏ విభాగాలు పాల్గొన్నాయన్నారు. అనంతరం డీజీపీ వాలీబాల్ మ్యాచ్‌ను వీక్షించి, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు.

**ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ ఎక్స్ పో..**

క్రీడా పోటీలను పురస్కరించుకొని పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ లో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పో ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సతీమణి హేమ శివధర్ రెడ్డి ప్రారంభించారు. పోలీసులకు ఉపయోగపడే ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, శారీరక వ్యాయామ, క్రీడా పరికరాలు, వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, క్రీడాభిమానులు, సందర్శకులు విశేష ఆసక్తి కనబరుస్తున్నారు. జైళ్ల శాఖ ఏర్పాటు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తోంది. ఖైదీలు ఏర్పాటు చేసిన డోర్ మ్యాట్ లు, ఫ్లోర్ క్లీనర్ లు, టవల్స్, బెడ్ షీట్లు, కలపతో తయారు చేసిన హస్త కళాకృతులు, నిత్యజీవితంలో రోజువారీ ఉపయోగించే వస్తువులు కుర్చీలు, మొబైల్ స్టాండ్లు, మహిళా ఖైదీలు తయారుచేసిన సరికొత్త డిజైన్ గాజులు, బ్యాగులు తదితర వస్తువులు స్టాల్లో కొలువయ్యాయి. అలాగే ట్రాఫిక్ స్టాల్లో అదునాతన సాంకేతిక పరికరాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రోబో ఆకట్టుకుంటున్నాయి. ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన వివిధ డ్రగ్ టెస్టింగ్ కిట్లు, ఇతర పరికరాలు ప్రదర్శించారు. పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం మిల్లెట్స్, తృణ ధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులకు స్థానం కల్పించారు. వ్యాయామానికి సంబంధించి డెకత్లాన్ సంస్థ వ్యాయామం, క్రీడా పరికరాలు, సైకిళ్లు ప్రదర్శించారు. ప్రభుత్వ నేచర్ క్యూర్ ఆసుపత్రి స్టాల్, కళ్ల కు సంబంధించిన స్టాల్, తెలంగాణ సంప్రదాయ పిండి వంటకాల స్టాల్ కొలువుదీరాయి. చిన్నారుల కోసం వివిధ ఆట వస్తువులను ఏర్పాటు చేశారు.ఈశనివారం వరకూ ఈ ప్రదర్శన కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సౌమ్య మిశ్రా, డైరెక్టర్ జనరల్ - జైళ్ల కరెక్షన్స్ సర్వీసెస్; విక్రమ్ సింగ్ మాన్, డిజి అగ్నిమాపక శాఖ; మహేశ్ మురళీధర్ భగవత్, ఏడిజిపి లా అండ్ ఆర్డర్; డాక్టర్ అనిల్ కుమార్, ఏడిజిపి ఆపరేషన్స్ గ్రే హౌండ్స్ అండ్ ఆక్టోపస్; విజయ్ కుమార్, ఏడిజిపి ఇంటెలిజెన్స్; వీబీ కమలాసన్ రెడ్డి, ఓఎస్డీ, ఐఎస్ డబ్ల్యూ; డాక్టర్ గజరావు భూపాల్, పీఉ ఎల్, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ; ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐజీ మల్టీ జోన్ -- ×; సుమతి, తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ; ఆవుల రమేశ్ రెడ్డి, త్రిపుర ఐజీ; సైబరాబాద్ డిసిపిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంచే జారీ చేశారు.

# తెల్లాపూర్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**రంగారెడ్డి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** విప్లవ జ్యోతి శివాజీ జయంతి వేడుకలలో పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాటం శ్రీనివాస్ గౌడ్ , బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ హాజరయ్యారు.భారత దేశవ్యాప్తంగా వాడవాడలా ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు పోరాట యోధుడు శివాజీ మహారాజ్ మొగల్ సామ్రాజ్య అధిపతులనే గడగడలాడించిన మహారాష్ట్ర శివాజీ మహారాజ్ జయంతి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ గ్రామం శివాజీ విగ్రహ ప్రాంగణంలో జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. హిందూ సామ్రాజ్య స్థాపకుడు మహారాష్ట్ర శివాజీ జయంతి వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసంగా ధూమ్ ధామ్ గా జరుపుకున్న తెల్లాపూర్ గ్రామ కమిటీ. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఊరేగింపు లో పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి మరియు శివాజీ విగ్రహానికి పూలదండలతో సత్కరించి గ్రామం నుండి పొలిమేరల వరకు శివాజీ అమర్ హై శివాజీ మహారాజ్ కీ జై హిందూ రాజ్ శివాజీ మహారాజ్ అనే నినాదాలతో ఊరేగింపు తీయడం జరిగింది ఈ సందర్భం పురస్కరించుకుని బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ఔరంగజేబు లాంటి కర్కశరాజు ను ఎదిరించి హిందూ సామ్రాజ్యాన్ని నిలబెట్టిన ఘనత శివాజీకి దక్కుతుంది శివాజీ మహారాజ్ ఆదర్శపరుడు యుద్ధ పిపాసి ఎంతటి బలవంతులైన ఎదుర్కొనే శక్తి సామర్థ్యం కలవాడు. వీరత్వం ఉట్టి పడి భయమే లేని వ్యక్తి శివాజీ మహారాజ్ ముఖ్యంగా మొగల్ సామ్రాజ్య ఢిల్లీ పీఠాన్ని కూడా గడగడలాడించడం జరిగింది. జీజ బాయ్ తల్లి పెంపకంలో పెరిగిన వీర ధీర పురుషుడు శివాజీ మహారాజ్ అంటే హడల్ సింహ స్వప్నం కూడా. నేటి మన ప్రజాస్వామ్యంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు దోపిడీలు భూకబ్జాలు ఎన్ని చెడు లక్షణాలు జరుగుతున్నాయో యువతకు తెలుసు శివాజీ మహారాజ్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత మహిళలు ప్రతి ఒక్కరు కూడా భయం లేకుండా నీతివంతమైన ప్రజాపాల కోసం ప్రయత్నం చేయాలని పిడికెడు, గుప్పెడు మంది లీడర్లు అన్యాయం చేస్తే ఊరుకోకుండా ఎదిరించి బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించాలని దానికి పోరాటయోధులుగా యువత మహిళలు జ్ఞానవంతులు ముందుకు రావాలని పిలుపునివ్వడం జరిగింది శివాజీ మహారాజ్ జయంతి భేరి రామచంద్ర యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, పటాన్ చెరువు కాంటెస్ట్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ తెల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రాగం దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ భరత్, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి,, పిసిసి బుచ్చారెడ్డి, అంజిరెడ్డి, మల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేపల్లి, రాజిరెడ్డి, దాకా రెడ్డి సుధాకర్ రెడ్డి, పాండు, మాజీ కౌన్సిల్ ఎల్ రవీందర్,, భాను భానుర్ రాజిరెడ్డి, బీసీ కులాల ఐక్యవేదిక సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్డే నరసింహ, యాదవ సంఘం అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, వడ్ల శివశంకర్, సంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, సిపి రెడ్డి, శేరిలింగంపల్లి తార నగర్ లో శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా పాల్గొన్న బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్, పాండు ముదిరాజ్, మరియు తారా నగర్ పెద్దలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు యువత అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఐక్యవేదిక ఆర్గనైజేషన్ సెక్రెటరీ హరికృష్ణ చారి పెరుగు రమేష్ యాదవ్, పి గణేష్ యాదవ్, పెద్దలు మహిళలు యువత చుట్టూ గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొని శివాజీ జయంతి ఉత్సవాన్ని పండుగ వాతావరణం లో ఘనంగా ఊరేగింపు ద్వారా సమావేశపరిచి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది .

# రాష్ట్రంలో మోగిన ఎన్నికల నగారా



**ఆలేరు ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు ముగిసి, అధికార కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరిగిన ఈ ఎన్నికలలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో జమ చేసుకుంది. ప్రస్తుతం మరో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు అవసరమైన షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల కమిషన్ కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది. ఏర్పాట్లను సైతం మొదలుపెట్టింది. ఇవే రాజ్యసభ ఎన్నికలు. త్వరలో ఖాళీగానున్న రాజ్యసభ స్థానాలను భర్తీ చేయడానికి ఈ షెడ్యూల్ను విడుదల చేసింది. ఈసీ, తెలంగాణతోపాటు మొత్తం పది రాష్ట్రాలలో ఈ ఎన్నికలను నిర్వహించనుంది. ఈ ఎన్నికలలో మొత్తం 37 మంది సభ్యులు ఎన్నిక కానున్నారు. ఏప్రిల్ 9వ తేదీ నాటికి వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 37 మంది సభ్యుల పదవీకాలం ముగియబోతుంది. తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టర్ అభిషేక్ మను సంఘవి, కె.ఆర్ సురేష్ రెడ్డి ఉన్నారు. మను సంఘవి కాంగ్రెస్ నుండి ఎన్నికయ్యారు. సురేష్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ ఎంపిక చేసింది. ఫిబ్రవరి 26 తేదీ గురువారం నోటిఫికేషన్ విడుదల అవుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 5 కాగా, మరుసటి రోజు నామినేషన్ల స్క్రూటీని నిర్వహించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 9వ తేదీ గడువు కాగా 16వ తేదీన పోలింగ్ ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం ఐదు గంటల నుండి ఓట్లను లెక్కిస్తారు. 20 నాటికి ఈ ప్రక్రియ మొత్తం పూర్తికానుంది. మొదటి విడతగా ఏప్రిల్ 2న మొత్తం 22 మంది సభ్యులు పదవీ విరమణ చేస్తారు. మహారాష్ట్ర నుండి డాక్టర్ భగవత్ కిషన్ రావు కరద్, డాక్టర్ ఫౌజియా తహసిన్ అహ్మద్ ఖాన్, ప్రియాంక విక్రం చతుర్వేది, శరత్ చంద్ర గోవిందరావు పవార్, ధైర్య శీల్ మోహన్ పాటిల్, రజని అశోక రావు పాటిల్, రాందాస్ బందు అదవాలే, ఒడిశా రాష్ట్రం నుండి మమత మొహంతా, మజ్బుల్లా ఖాన్, సుజిత్ కుమార్, నిరంజన్ బిషి పదవీకాలం ముగుస్తుంది. తమిళనాడు నుండి ఎన్ ఆర్ ఇలాంగో, పి సెల్వరాసు, ఎం తంబిదురై, తిరుచ్చి శివ, డాక్టర్ కనిమోలీ, ఎన్వీఎన్ సోమ్, జీకే వాసన్ పదవి విరమణ చేస్తారు. పశ్చిమబెంగాల్ కు చెందిన రతబ్రత బెనర్జీ, సాకేత్ గోకలే, వికాస్ రంజన్ బట్టచార్య, శుభ్రత బక్షి పదవి ముగుస్తుండగా, మోసం నూర్ స్థానం ఈ ఏడాది జనవరి 5 నుండి ఖాళీగా ఉంది. రెండో విడతలో ఏప్రిల్ 9న మొత్తం 15 మంది సభ్యులు పదవి విరమణ చేయనున్నారు. అస్సాం నుండి రామేశ్వర్ తేలి, భువనేశ్వర్ కలిత, అజిత్ కుమార్ భూయన్ పదవి విరమణ చేస్తారు. బీహార్ నుండి అమరేంద్ర ధారి సింగ్, ప్రేమ్చంద్ గుప్తా, రామ్నాథ్ ఠాకూర్, ఉపేంద్ర కుష్వహా, హరి వంశీ నారాయణసింగ్ పదవీకాలం ముగియనుంది. చతిస్గడ్ రాష్ట్రం నుండి కవి తేజ్పాల్ సింగ్ తులసి, పూలో దేవి మేధామ్, హర్యానా నుండి కిరణ్ చౌదరి, రామ్ చందర్ జాంగ్రా, హిమాచల్ నుండి ఇందు బాలగో స్వామి పదవి విరమణ చేస్తారు.

# విద్యార్థులలోనే సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు

**ఆలేరు ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని బయటకు తీసి, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఫిజికల్ సైన్స్ పరీక్షలు దోహదపడతాయని ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ మండల కన్వీనర్ రావుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టుల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 8, 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మీ మాట్లాడుతూ సబ్జెక్టు ఉపాధ్యాయులు అందరూ తమ తమ విభాగాలలో మేధస్సును వెలికి తీసేలా ఇలాంటి ప్రతిభ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షల వలన విద్యార్థులలో పోటీతత్వం బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులలో మెదడు చురుకుదనంగా తయారయ్యే అవకాశం పోటీ పరీక్షల వలన ఉంటుందని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు మంచి మార్గం అని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని జిల్లా స్థాయికి ఎంపిక



చేసినట్లు కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ ప్రతిభ పరీక్షలలో ప్రథమ స్థాయి బహుమతి పొందిన ఆలేరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చొప్పదండి సంజయ్, సారాజిపేట పాఠశాలకు చెందిన సిహెచ్ సంధ్య ద్వితీయ స్థానం పొందింది. టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సాక్షర తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. వీరిని త్వరలో నిర్వహించే జిల్లా స్థాయి పరీక్షలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఆలేరు ప్రధాన ఉపాధ్యాయురాలు దాసరి మంజుల, ఉపాధ్యాయులు





సంజీవరెడ్డి, బూడిద శ్రీను, కర్నే చంద్రశేఖర్, నాగేశ్వరరావు, మల్లారెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 33 ఏళ్ల తర్వాత ఒకేసారి క్రిస్టియన్స్, ముస్లింల ఉపవాస దీక్షలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్);** ఈ ఏడాది ఓ అరుదైన ఆధ్యాత్మిక సంఘటన చోటు చేసుకుంది. ఈ ఏడాది క్రిస్టియన్ల లెంట్ ముస్లింల రంజాన్ ఉపవాస దీక్షలు దాదాపు ఒకేసారి ప్రారంభమవుతున్నాయి. ఇది చాలా అరుదైన సంఘటనగా భావిస్తున్నారు. సుమారు 33 సంవత్సరాల తర్వాత ఇలా రెండు మతాల ఉపవాస దీక్షలు కలిసి రావడం చాలా ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో 1993లో లెంట్, రంజాన్ దీక్షలు ఒకేసారి ప్రారంభం కాగా.. మళ్ళీ 33 ఏళ్ల తర్వాత ఈ ఏడాది అలాంటి అరుదైన సమయం సంభవించడం రెండు మతాల వారు విశేషంగా భావిస్తున్నారు.

### రంజాన్.. చాంద్రమాన క్యాలెండర్

రంజాన్ పూర్తిగా ఇస్లామిక్ చాంద్రమాన కాలెండర్ ఆధారంగా ఉంటుంది. చాంద్రమాన (చంద్రుడి ఆధారంగా) సంవత్సరము సూర్యమాన(సూర్యుని ఆధారంగా) సంవత్సరంతో పోలిస్తే సుమారు 10-11 రోజులు చిన్నది. అందువల్ల ప్రతి సంవత్సరం రంజాన్ సుమారు 10-11 రోజులు ముందుగా వస్తుంది. ఈ విధంగా 33 సంవత్సరాలకు ఒకసారి పూర్తి చక్రం పూర్తవుతుంది. 1447 హిజ్రీ నెలవంక దర్శనంతో ఉపవాసాలు మొదలు పెడతారు. సౌదీ అరేబియా, యూఏఈ , ఇతర గల్ఫ్ దేశాల్లో నిన్ననే చంద్రవంక దర్శనం ఇవ్వడంతో.. నేటి నుంచి ప్రపంచం అంతా ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.

### లెంట్.. సూర్యమాన క్యాలెండర్

మరోవైపు క్రిస్టియన్ సంప్రదాయంలో లెంట్ (బూడిద బుధవారం)తో ప్రారంభమవుతుంది. ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 18న వచ్చింది. నేటి నుంచి ఈస్టర్ వరకు 40 రోజులు వీరి ఉపవాస దీక్షలు కొనసాగుతాయి. క్రిస్టియన్ లెంట్ మాత్రం గ్రెగోరియన్ సూర్యమాన కాలెండర్ ప్రకారం నిర్ణయించబడుతుంది. అందుకే ఈ రెండు ఉపవాస కాలాలు ఖచ్చితంగా ఒకేసారి ప్రారంభమవడం చాలా అరుదుగా మాత్రమే జరుగుతుంది. ఈ కాలంలో రెండు మతాల వారూ కఠిన ఉపవాసాలతో, ప్రార్థనలు, దానధర్మాలు చేస్తూ, ఆత్మపరిశీలనకు ప్రాధాన్యత ఇస్తారు. ఇరు మతాల పెద్దల ప్రకారం.. పరస్పర గౌరవం, శాంతి, సామరస్యానికి ఇది ఒక మంచి అవకాశం అంటున్నారు. భిన్న మతాలవారు ఒకేసారి ఆధ్యాత్మిక ప్రార్థనల్లో పాల్గొనడం సమాజంలో ఐక్యతకు చిహ్నం అని భావిస్తున్నారు.

# ముత్యంపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత

- చివరకు న్యాయమే గెలిచిందన్న గ్రామస్తులు
- బాధ్యులపై కఠిన చర్యల కోసం డిమాండ్
- అధికారులు చేయలే, అడ్వకేట్ చేశారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిపై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను గురువారం అధికారులు కూల్చివేయడం ద్వారా గ్రామంలో న్యాయం గెలిచిందన్న భావన వ్యక్తమవుతోంది. అక్రమ కట్టడాన్ని రాజకీయ పలుకుబడితో కట్టడంతో అధికారులు సైతం వెనుకంజ వేశారనే వ్యక్తం అయింది. అయినప్పటికీ హైకోర్టు అడ్వకేట్ ముందుకు వచ్చి పోలీసులు అధికారులతో కలిసి అక్రమ కట్టడని కూల్చివేయించారు. అక్రమ కట్టడం వెనుక ఒక మాజీ ప్రజా ప్రతినిధి , వారి కుటుంబం పేరుపై రిజిస్టర్ చేసి నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ హై కోర్టు తుది ఆదేశాల మేరకు ఈ కూల్చివేత పై చర్యలు చేపట్టారు.

### పాఠశాల స్థలం అక్రమన పై గ్రామస్తుల ఆగ్రహం...

గ్రామస్తుల కథనం ప్రకారం, ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన సర్వేనెంబర్ 638/ ఎ /1, 638 /ఎ/ 2,638/ ఎ ఏ లో రెండు ఎకరాల 11 గుంటల స్థలం సుమారు రెండు కోట్ల వరకు విలువచేసే స్థలాన్ని గత ప్రభుత్వ కాలంలో ఉప సర్పంచ్‌గా ఉన్న శిరీష్ గౌడ్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆక్రమించారు. ఆ స్థలాన్ని తన భార్య రోజా పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి, అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించారు. నిర్మాణం ప్రారంభ దశలోనే గ్రామస్తులు ఈ విషయాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అయిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులతా కలిసి కోర్టును ఆశ్రయించి గ్రామస్తులు న్యాయపోరాటానికి దిగారు. ప్రభుత్వ భూమిని రక్షించేందుకు, పిల్లల భవిష్యత్తు కోసం గ్రామస్తులు



కలిసి తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. కోర్టు ప్రారంభంలోనే నిర్మాణాన్ని యథాస్థితిలో నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా రాజకీయ పలుకుబడితో అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని నీర్మాణాన్ని పూర్తి చేసి, షాపులు, గదులను అద్దెకు ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపించారు.

### హై కోర్టు తుది ఆదేశాలు .... జేసీబీతో కూల్చివేత

సుమారు నాలుగు నుంచి ఐదేళ్ల పాటు కేసు విచారణ కొనసాగిన అనంతరం, హై కోర్టు స్పష్టమైన తుది తీర్పు ఇచ్చింది. ఆక్రమిత కట్టడాలను పూర్తిగా కూల్చివేసి, ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ పాఠశాలకు అప్పగించాలని ఆదేశించింది. అధికారులు ఆలస్యం చేయడంతో, హై కోర్టు అడ్వకేట్ సరళ మహేందర్ ముత్యంపేటకు చేరుకొని దోమకొండ ఎస్సై ప్రభాకర్ భద్రతతో డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఎంపీడీవో ప్రవీణ్ ఎమ్మార్వో సుధాకర్ ల సమక్షంలో జేసీబీ యంత్రాలతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ప్రస్తుతం ఆ భూమిని అధికారికంగా పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు.

### జర్నలిస్టులపై కేసులు -- గ్రామస్తుల ఆగ్రహం...

ఈ అక్రమ నిర్మాణంపై గతంలో వార్తా కవరేజ్ చేసిన



జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం కూడా తీవ్ర వివాదానికి కారణమైంది. నిజాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టులను భయపెట్టేందుకు కేసులు పెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### పిల్లల భవిష్యత్తు కోసమే....

పాఠశాల భూమిని కాపాడటం కోసం మేము ఎన్నో సంవత్సరాలు పోరాడాం. చివరకు న్యాయం జరిగింది. ఇది గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇకపై ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే శిరీష్ గౌడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని, ఈ ఘటన ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల బాధ్యతను మరోసారి గుర్తు చేసింది. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కఠిన పర్యవేక్షణ, అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముత్యంపేట ఘటన న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిందనీ చెప్పాలి.

# 20వేల ఎయిడెడ్ టీచర్లను క్రమబద్ధీకరించనున్న కేరళ ప్రభుత్వం



**తిరువనంతపురం ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** సుప్రీంకోర్టు విచారణకు ముందుగానే కేరళ రాష్ట్రంలోని ఎల్డీఎ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న సుమారు 20వేల మంది ఉపాధ్యాయుల సర్వీసును క్రమబద్ధీకరించనున్నట్లు బుధవారం నాడు ప్రకటించింది. రెండు వరలోగా ప్రతిపాదనలను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించింది. ఈ క్రమబద్ధీ తనపై తుది తీర్పు సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని కేరళ విద్యాశాఖ మంత్రి వి శివన్ కుట్టి తెలిపారు. రాష్ట్రంలోని ఏడెడ్ పాఠశాలల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం రిజర్వేషన్ల అమలు, ఉపాధ్యాయుల నియమకాలను ఆమోదించడం సహా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న న్యాయ సంక్లిష్టతలను పరిష్కరించడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల హక్కు చట్టం 2017 ప్రకారం ఎయిడెడ్ పాఠశాలల్లో వారికి నాలుగు శాతం రిజర్వేషన్ల అమలు చేయడం తప్పనిసరి అని అన్నారు. గతంలో 1996 చట్టం ప్రకారం మూడు శాతం రిజర్వేషన్లు ఉండేదని గుర్తు చేశారు. న్యాయవివాదం కారణంగా ఏడేడు పాఠశాలలోనూ కోటాను అమలు చేయడంలో జాప్యం, చట్టపరమైన వివాదాలకు దారితీస్తుందని వివరించారు. 1996 నుండి రిజర్వేషన్లను పునరాలోచించి అమలు చేయాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే ఉన్న వేలాది మంది ఉపాధ్యాయులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని ప్రభుత్వం వాదించింది. అనంతరం రాష్ట్రం అప్పీలు దాఖలు చేసిందని గుర్తు చేశారు. డివిజన్ బెంచ్ తీర్పు ప్రకారం 2021 తర్వాత నియమించబడిన ఉపాధ్యాయులను రోజువారి వేతన స్థితికి తగ్గించినట్లు సమాచారం ఉంది అని ఆయన అన్నారు. లాయర్ సర్వీస్ సొసైటీ దాఖలు చేసిన పిటిషన్ పై విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన పోస్టులను మినహాయించి, జనరల్ కేటగిరి నియమ కొరకు సుప్రీంకోర్టు అనుమతించిందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ పాఠశాలలకు మంజూరు చేసిన ప్రయోజనాన్ని, ఇతర ఎయిడెడ్ పాఠశాలల యజమానులకు కూడా విస్తరించాలని కోరుతూ రాష్ట్ర సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని తెలిపారు. ఈ కేసును ఏప్రిల్ కు వాయిదా వేసినట్లు చెప్పారు. రాష్ట్రం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది, న్యాయ సలహా ఆధారంగా సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్లు తుది పరిటాలకు లోబడి, ఇతర యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులను సైతం క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయాలని నిర్ణయించిందని మంత్రి అన్నారు. ఎన్ఎస్ఎస్ పాఠశాలలో జనరల్ కేటగిరి ఉపాధ్యాయుల నియమకాలకు సంబంధించి, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు వర్తించేలా ఎల్డిఎఫ్ ప్రభుత్వం చట్టబద్ధంగా సాధ్యమైనంతవరకు చేస్తోందని ఇటీవల శాసనసభలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మద్యం షాపుల వల్ల మహిళలు ఆడ పిల్లలు భయాందోళన గురవుతున్నారు

ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందించిన గోకవరం గ్రామస్తులు..

**గోకవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** 19గోకవరం ఆర్టీసీ డిపోను ఆనుకుని ఆగ్నేయ దిశగా ప్రధాన రహదారిపై ఉన్న రెండు మద్యం షాపులు వల్ల మహిళలు, కళాశాల విద్యార్థినులు అటుగా వెళ్లేందుకు భయ భ్రాంతులకు గురవుతున్నారంటూ, జనావాసాల్లో మద్యం షాపులు వద్దంటూ కోరుకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస బాలాజీ కి గోకవరం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రద్దీప్రాంతాలు గుడి బడి జనావాసాలు తిరిగే తదితర ప్రదేశాల్లో మద్యం షాపులు ఉండకూడదని ప్రభుత్వ నిబంధన పక్కాగా ఉన్న గోకవరంలోని మద్యం షాప్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని, అనునిత్యం ఈ రెండు షాపుల దగ్గర నుండి వందలాది మహిళలు విద్యార్థులు కళాశాలలకు వివిధ వృత్తుల నిమిత్తం వస్తువు పోతూ ఉంటారని ఇలాంటి మహిళలు అత్యధికముగా తిరిగే ప్రాంతాల్లో మద్యం షాపులు ఏర్పాటు చేయడం వెనక ఎక్సైంజ్ అధికారులు ఏమి చేస్తున్నారు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణం తిని పై చర్యలు తీసుకుని ఇక్కడి నుండి షాపులు తొలగించాలని వారు కోరారు.



# విద్య పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం




**కామారెడ్డి ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీపీటిఎఫ్ కార్యాలయంలో గురువారం నాడు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం రద్దు కొరకు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యాశాఖకు 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ, పాఠశాలల మూసివేత నిలుపుదల కొరకు, యూనివర్సిటీల స్వయంప్రతిని కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి తేవుల మాట్లాడుతూ ఉపాధ్యాయులు రేష్నలైజేషన్ విధానాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. తీపిటిఎఫ్ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు చింత లింగం మాట్లాడుతూ జిల్లాలో మూతబడిన పాఠశాలలను పున ప్రారంభించేందుకు కార్యాచరణ రూపొందించి, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యమాలలో ప్రజలను మమేకం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాస్, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు టి హనుమాన్లు, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విజయరామరాజు, ఏపీపీఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్, డిటిఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు జి కిషన్ గౌడ్, కే రామచంద్రం, ఎస్ అంజయ్య, ఈ గంగా ప్రసాద్, విద్యార్థి సంఘాల నాయకులు బి విట్టల్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీ సునీల్, కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజకుమార్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా 60 గ్రామపంచాయతీలకు ఫర్నిచర్ అందించిన సుభాష్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి సౌకర్యవంతమైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత, సంఘసేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ముందుకు వచ్చారు. బీబీపేట్ మండలం జనగామ గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి గురువారం కామారెడ్డి నియోజకవర్గంలోని 60 గ్రామపంచాయతీలకు కుర్చీలు, టేబుళ్లు అందజేశారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ గ్రామ సర్పంచి మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పాత స్వామి, వార్డ్ మెంబర్లు నరసింహ చారి, వంశి, తుజాల్పూర్ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, అశోక్ గౌడ్, జనగామ గ్రామానికి చెందిన బోధ సాయికుమార్, కప్పెర వెంకటరామిరెడ్డి, చాట్ల బాబు, చింతల రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ ని గడువు తేదీ లోపల పూర్తి చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల.

**( రేపల్లె నియోజకవర్గఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని వ్యవసాయ సాగుచేసిన వివిధ పంటలకు సంబంధించి సూపర్ చెక్ తనిఖీ చేయడం జరిగింది. బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల. సాగుచేసిన వివిధ



పంటలకు సంబంధించి సూపర్ చెక్కు తనిఖీ చేయటం జరిగినది. అందులో భాగంగా సాగు సర్వే నెంబరు, విస్తీర్ణం,రైతు పేరు, పంట,నీటి వసతి, పంట రకం, వంటి తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సూపర్ చెక్ అప్ నందు సబ్మిట్ చేయడం జరిగినది. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ చెరుకుపల్లి మండలంలో 16860 ఎకరాల పంటల సాగు విస్తీర్ణం కు గాను ఇప్పటి కి 15828 ఎకరాలు ఈ పంట నమోదు చేయటం జరిగినదని, మిగతా విస్తీర్ణం ఈనెల 25వ తేదీ లోపల నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు అదేవిధంగా ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు యొక్క ఈ కేవైసీ ని గడువు తేదీ లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు కూడా రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఈనెల 28వ తేదీ లోపల కోరారు కోరారు. రాబోయే రోజుల్లో ప్రతి ప్రభుత్వ పథకానికి రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి తప్పనిసరి అని తెలిపారు చెరుకుపల్లి మండలంలో ఇంకా1103 మంది రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాల్సి ఉందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు~ూ. లక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి వీఎ. ఫారుక్, వ్యవసాయ విస్తరణ అధికారి దీణ రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల వ్యాయామ ఉపాధ్యాయుడు జర్సింగి పొట్టన్న ఆకస్మిక మృతి.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** గిరిజన గురుకులంలో దాదాపు 20 సంవత్సరాలుగా పీడీ (గ్రేణ)గా సేవలందించిన గిరిజన ఉపాధ్యాయుడు జర్సింగి పొట్టన్న (49) ఆకస్మికంగా గురువారం మృతి చెందారు. ప్రస్తుతం +. మాడుగుల ఏ పి ఆర్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఆయన, 18-02-2026 గురువారం నాడు పాఠశాలలో విద్యార్థుల అసెంబ్లీ పూర్తైన అనంతరం అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. తక్షణమే ఆయనను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కె జి ఎచ్ కు రిఫర్ చేయగా, అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సుమారు 12 గంటల సమయంలో మృతి చెందారు. మృతుడు జర్సింగి పొట్టన్న స్వగ్రామం సొలగంపుట్టు, ముంచింగిపుట్టు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా. ఆయన అకాల మరణం విద్యార్థులు, ఉపాధ్యాయ వర్గంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంగా ఏటిడబ్ల్యువో నాగ శిరీష, ఎంఈవో బాబురావు సంతాపం తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ వేణు, ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, విద్యారంగానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

# కోటప్పకొండ తిరణాలకు వెళ్లిన బాలుడు కనిపించడం లేదు



**మాచవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం శ్రీ రుక్మిపురం గ్రామానికి చెందిన బత్తుల వెంకట నాగ వయసు 14 సంవత్సరాలు మూడు రోజుల క్రితం కోటప్పకొండ లో నిర్వహిస్తున్న తిరుణాల వేడుకలకు వెళ్లిన ఈ విద్యార్థి మూడు రోజులుగా కనిపించడం లేదని తండ్రి బత్తుల శ్రీనివాసరావు తెలిపారు రాజుపాలెం మండలంలో ఒక హాస్టల్లో ఉంటూ తొమ్మిదవ తరగతి చదువుతున్న ఈ విద్యార్థి ఎవరికైనా కనిపించిన వెంటనే సమాచారం అందజేయాలని బాధితులు కోరుతున్నారు తన కుమారుడి ఆచూకీ కోసం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తండ్రి శ్రీనివాస రావు తెలిపారు విద్యార్థి ఆచూకీ తెలిసినవారు ఈ నెంబర్కు8184976447 సమాచారం ఇవ్వాలన్నారు

# నేడు మండల కేంద్రంలో 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల కేంద్రంలో పాటు కాకరపాడు, ఐటిడిఏ కాలనీ, సింగవరం, రాజేంద్రపాలెం చింతవానిపాలెం గ్రామాలకు ఈ నెల 20 వ తేదీన అనగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పాడేరు విద్యుత్ శాఖ ఈ ఈ పి. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల పరిసర ప్రాంతాలలో విద్యుత్ లైన్ల జంగిల్ క్లియరెన్స్ మరియూ కొన్ని లైన్ల మరమ్మత్తుల నిమిత్తం ప్రకటించిన ఆయా ప్రాంత గ్రామాలలో లైన్ల కు బాగుచేసే పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం చేసినట్టు విద్యుత్ శాఖ ఈ ఈ వేణు గోపాల్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా ప్రాంత ప్రజలు ఇందుకు సహకరించగలరు అని ఆయన తెలియజేసారు.

# మాచవరంలో ప్రమాద భరితంగా బస్సు ప్రయాణం

### ఫుట్ పాత్ పైన కూడా మహిళ ప్రయాణికులు



**మాచవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో బస్సు ప్రయాణం ఎంతో ఇబ్బంది పెడుతుందని ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం పెట్టినప్పటి నుండి ప్రతిరోజు మహిళా ప్రయాణికులు రద్దీ పెరిగిందని దీంతో ప్రయాణాలు ప్రమాద భరితంగా మారుతున్నాయి ఆఖరుకు ఫుట్పాత్ పై కూడా ఖాళీ లేకుండా మహిళలు ప్రయాణం చేస్తున్నారని ఇది ఎంతో ప్రమాదకరమని నేటిజల్లు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు కానీ ఆయా గ్రామాలకు అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేస్తే రద్దీ తగ్గి అవకాశం ఉందని ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తోటి ప్రయాణికులు కోరుతున్నారు. పిడుగురాళ్ల నుండి మాచవరం మండలం రేగుల గడ్డ వరకు రెండు సర్వీసులు మాత్రమే తిరుగుతున్నాయని అయితే ప్రయాణికుల రద్దీ దృశ్య అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు

# ఇతర శాఖలపని నుంచి మినహాయించాలి.

### వి ఆర్ ఓ సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**గోకవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మాతృ శాఖకు న్యాయం చేయలేకపోతున్నాం. ఇతర శాఖలపని నుంచి వి ఆర్ ఓ లను మినహాయించాలి అని రాష్ట్ర సంఘం అధ్యక్షులు పిలుపుమేరకు 16వ తేదీ నుంచి 19 వరకు మధ్యాహ్నం 1:00 నుంచి 2:00 వరకు నిరసన కార్యక్రమం చెపట్టారు. గ్రామ రెవెన్యూ అధికారులు అందరికీ ఇతర శాఖలో పని లో నిమగ్నం అయి ఉండడం వలన మాతృ రెవిన్యూ శాఖకు న్యాయం చేయలేకపోతున్నాం అని అందుకే ఇతర శాఖల పని నుండి మినహాయింపు కలిగించాలని గోకవరం మండల గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన చెప్పట్టారు. ఈ నిరసన కార్యక్రమం లో భాగంగా తహశీల్దార్ పి రామకృష్ణ కి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం నాయకత్వంలోకి రాజ్యాధికారం వచ్చినప్పుడు మాత్రమే శాశ్వత పరిష్కారాలు..!!

### వ్యాకాస జిల్లా అధ్యక్షులు.. ఎం.నాగేశ్వరావు




**నందికొట్కూరు ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు జై కిసాన్ పార్కులో గురువారం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు సీ.ఐ.టీ.యూ జిల్లా సహాయ కార్యదర్శి గంధం.నాగమణి మాట్లాడుతూ కోట్లాదిమంది కష్టజీవుల శ్రమను పెట్టుబడిదారులకు పాలక ప్రభుత్వాలు దోచిపెట్టడానికి ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారుల కనుమూణంగా మార్పు చేస్తున్నారని వారు ఆరోపించారు.కార్మికులు,కష్టజీవులు రాజ్యాధికారంలోకి వచ్చినపుడు మాత్రమే శాశ్వత పరిష్కారం అవుతుందని అప్పటివరకు కష్టజీవులంతా కుల,మతాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించినప్పుడు మాత్రమే కొంత ఉపశమనం కలుగుతుందన్నారు.ఉద్యోగులు,కార్మికులు,స్కీం వర్కర్స్,శ్రమకు తగ్గ వేతనాలు అందక అరకొర వేతనాలతో వెట్టి చాకిరి గురవుతున్నారని వారు ఆరోపించారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 17 18 19 తేదీలలో నంద్యాల పట్టణంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఆ మహాసభలు జయప్రదం కోసం సహాయ సహకారాలు అందించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు డి.మదర్ బి,ఉస్మాన్ భాష,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సి. నాగన్న,కొంగర వెంకటేశ్వర్లు,సంపంగి. వెంకటేశ్వర్లు,లక్ష్మన్న, గోకారి,రైతు సంఘం నాయకులు బేస్తరాజు,కే.తారేష్,నాగరాజు,మహిళా సంఘం నాయకురాలు సాజిదాబి,శాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్. యువ నాయకులు యరపతినేని నిఖిల్



**మాచవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** ముస్లిం సోదరులు పవిత్రంగా ఉపవాసాలు ఉండి జరుపుకునే పండుగ రంజాన్ పండుగని గురజాల నియోజకవర్గ టిడిపి యువ నాయకులు యరపతినేని నిఖిల్ అన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మనకు సహనం దానం ప్రేమ సోదరా భావం అనే గొప్ప విలువలను నేర్పే పవిత్ర కాలమని ఈ మాసం మనమందరికి శాంతి సౌభాగ్యాలు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు ఈ పవిత్ర మాసంలో ఉపవాసం నమాజ్ దువ్వాలతో మన హృదయాలను పవిత్రంగా మారాలని అల్లా కరుణ కటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరూ ఆరోగ్యంతో ఐశ్వర్యాలతో నింపాలని ప్రార్థిస్తున్నామన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి




**కాకినాడ, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మొత్తం 8 చెక్కులు మంజూరు చేశారు.ఈ మొత్తాన్ని వైద్య చికిత్స కోసం అధికంగా ఖర్చు చేసిన పేద,మధ్యతరగతి కుటుంబాలకు అందజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవసరమైన సమయంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని వారు తెలిపారు.ఎంపీ సానా సతీష్ బాబు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,ఎంపీ పిఏ గౌరీ శంకర్,తెలుగుదేశం పార్టీ నాయకురాలు మీసాల సునీత తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూ. ల అటవీ శాఖ కలప మట్టిపాలు

### విక్రయానికి నోచుకోని మారుజాతి కలప

### మూడేళ్లు దాటిన కొనుగోలు కు ముందుకు రాని వ్యాపారులు..?

**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ అటవీ శాఖకు చెందిన సుమారు కోటి రూ.కలప మూడేళ్లుగా మట్టిపట్టి వృథాగా పోతుంది. ఇందుకు ప్రధాన కారణంగా వ్యాపారులు అడిగిన ధరకు అటవీ శాఖ ప్రకటించిన రేట్ల కు భారీ వ్యత్యాసం ఉండటమే అసలు కారణంగా చెబుతున్నారు. ప్రభుత్వ అటవీ శాఖకు ఎక్కువగా లభ్యమయ్యే ఆదాయం ఏదైనా ఉందంటే అది ఇలాంటి కలప విక్రయం తోనే వస్తుందనేది తెలిసిందే. అయితే కొయ్యూరు మండలం కాకరపాడు దరి ఆ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక డిపో ద్వారా మారుజాతి కలపను( సరుకును ) కొనుగోలు చేసేందుకు పెద్దగా వ్యాపారులు ముందుకు రావటం లేదు. దీంతో ఇక్కడ డిపోలో నిల్వ చేసిన దాదాపు కోటి రూ. మారుజాతి కలప దాదాపు వెయ్యి టన్నుల కలప ఎండకి, వానకి తడిసి మట్టిపట్టి నిరుపయోగంగా దర్శనం ఇస్తుంది.2023 నవంబర్ లో ఇక్కడ మారుజాతి కలప డిపో ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వివిధ జాతులకు చెందిన పలు రకాల మారుజాతి కలపను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రేట్ల కు విక్రయించేందుకు సిద్ధం చేశారు. అయితే అటవీ శాఖ ప్రకటించిన రేట్లకు ఇక్కడ ఉన్న మారుజాతి కలప కు ధర వ్యత్యాసం బాగా తేడా ఉందనే కారణంతో కొయ్యూరు వద్ద ఏర్పాటు చేసిన కలప డిపో దగ్గర కు రావటం లేదనే మాట వినిపిస్తోంది. అదే తరహా లో ఈ డివిజన్ పరిధిలోని ఉన్న లోతుగెడ్డ వద్ద మారుజాతి కలప డిపో కు వ్యాపారులనే వారెవరూ కేవలం మారుజాతి కలప కే అంత ధరలు ప్రకటిస్తే కొనుగోలు చేసి వీటిని మేమేలా విక్రయించుకోవాలంటూ ప్రశ్నిస్తున్నట్టు చెబుతున్నారు. ఏభై



శాతం వరకు వీటి ధర వ్యత్యాసం ఉండటంతోనే ముందుకు రాలేకపోతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు.ఈ టెండర్ల రేట్లకు రెండు, మూడు సార్లు ధరలు ప్రకటిస్తే కొనుగోలు చేసి వేలం వంటి అంశాలపై ఉన్నత అధికార్లు సరి చేయని కారణంగా అటవీ శాఖ వీటి ధరలను ప్రభుత్వ నారమ్స్ ప్రకారం తగ్గించేందుకు ముందుకురాలేక పోతున్నట్టు తెలూస్తుంది.

మహారాష్ట్ర కలప తక్కువ ధరకు దొరకతమే కారణంగా చెబుతున్నారు. ఏ పి లో విలువైన జాతి కలప తగినంత లభ్యమవని నేపథ్యంతో పాటు మహారాష్ట్ర నుంచి వస్తున్న కలప అతి తక్కువ ధరకే దొరుకుతున్న తరుణంలో పర్నిచర్ చేసుకునే కార్పెంటర్స్ మరియూ పలువురు కలప వ్యాపారం చేస్తున్న వారాంతా మహారాష్ట్ర నుంచి వస్తున్న (సీసం జాతి) కలపనే కొనుగోలు చేసి పనులు చేసుకుంటున్నట్టు చెబుతున్నారు. కాగా ఈ ఏ పి కలప డిపో లో దొరికే కలప ఇటీవల 516 నేషనల్ హై వే రోడ్డు నిర్మాణం నిమిత్తం అటవీ శాఖ చెట్ల ను కట్టింగ్ చేసిన మారుజాతి కలప కావటం తో వీటి ద్వారా ఆయా వ్యాపారులు కొనుగోలు చేసినా తిరిగి వేరే వారికి విక్రయించుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవటం ఒక కారణంగా ఆయా కలప వ్యాపారం చేస్తున్న వ్యాపారులు ముందుకు రావటం లేదని అంటున్నారు.ఈ మారుజాతి కలప మూడేళ్లుగా ఇక్కడ నిల్వ చేసి వేలం పాట పెడుతున్నప్పటికి ఇప్పటి వరకు కేవలం 32 లక్షల రూపాయిలు వరకే కొనుగోలు జరిగినట్టు చెబుతున్నారు. ఇంకా దాదాపు 450టన్నుల వరకు మారుజాతి కలప డిపో లో నిల్వ చేయగా కొనేందుకు వ్యాపారులు ముందుకు రాక ఈ సరుకు అంతా మట్టిపాలు అవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇంకా దాదాపు కోటి రూపాయల వరకు సరుకు ఇక్కడ కొనుగోలు సాగక దర్శనం ఇస్తున్న పరిస్థితి. దీంతో మూడేళ్లుగా ఈ డిపోలో మారుజాతి సరుకు కొనుగోలు చేసేందుకు ఏ ప్రాంత వ్యాపారులు, కార్పెంటర్స్ ఈ ఒక్కరూ ఆసక్తి చూపటం లేదని తెలిస్తుంది.

**ఉన్నతాధికార్లు ప్రత్యేక చర్యలు చేపడితేనే ప్రభుత్వ ఆదాయం కొంతైనా దక్కేది.**

కొయ్యూరు వద్ద ఏర్పాటు చేసిన మారుజాతి కలప డిపో ద్వారా వ్యాపారులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ ధరల్లో తలెత్తిన వ్యత్యాసాన్ని సవరిస్తేనే కొంతమేరకైనా ఇక్కడ సరుకు చెల్లుబాటు అయ్యే అవకాశం ఉంటుందని పలువరు వ్యాపారులు అంటున్నారు. ఆ దిశగా అటవీ శాఖ ఉన్నతాధికార్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేని పక్షంలో ఇక్కడ సరుకు మరింత మట్టిబట్టి ఎటూ చెందక పోయే పరిస్థితులు తప్పవని సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషి తో ప్రజలకు అందుబాటులోకి వచ్చిన శ్రీ సత్యసాయి మంచినీరు

### హర్షం వ్యక్తం చేసిన మహిళలు, శ్రీ సత్య సాయి కార్మికులు

**ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** గత వైసీపీ పాలకులు, వారి మద్దతుదారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్యే నెహ్రూ సారధ్యంలో పనిచేయడానికి ఎంతో గర్వంగా ఉందన్న తెలుగు తమ్ముళ్ల పదవి కొంతమందికి అలంకారమైతే ఆ పదవికే వన్నెతెచ్చిన నాయకుడు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అని చెప్పక తప్పదు. ఎన్నికలలో నెగ్గిన తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రజలకు అందుబాటులో లేకుండా తిరిగే నాయకులను గతంలో కలర్ చూసాం, కానీ జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గోకవరం తెలుగు తమ్ముళ్లు తెలిపారు. కార్మికులకు కనీసం జీతాలు ఇవ్వలేక, చెడిపోయిన మోటార్లను రిపేరు చేయించలేక గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా మరుగున పడేసిందని వారు ఆరోపించారు. గ్రామస్తుల తాగునీటి కష్టాలను గమనించిన జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రత్యేక చొరవ తీసుకున్నారని సత్యసాయి ప్రాజెక్టు బాధ్యతలను ఆయన స్వయంగా భుజాన వేసుకుని, ప్రక్క నియోజవర్గం పురుషోత్తపట్నం వెళ్ళి మరమ్మతు పనులను వేగవంతం చేశారు. ఉభయ జిల్లాల కలెక్టర్ ల తో మాట్లాడి ఆయన కృషితో పెండింగ్లో ఉన్న కార్మికుల జీతాలు సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించడంతో ఆయన కృషి ఎనలేనిది. రెండవ దఫా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ తో చర్చించి పాడైపోయిన మోటార్లు, పైప్‌లైన్లను రిపేర్ చేయించి తిరిగి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. నెలల తరబడి తాగునీటికి ఇబ్బందులు పడిన గ్రామస్తులు, మహిళలు.. ఇప్పుడు మళ్లీ నీరు వస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరా పునరుద్ధరణను పురస్కరించుకుని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద తాగునీటి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోకవరం మండల టీడీపీ అధ్యక్షులు పిల్లా చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా మహిళలకు నీటిని అందించి ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమన్న దొర,మాజీ జెడ్పీటీసీ పాలూరు బోస్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపె భరత్, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, మండిగ గంగాధర్, కార్యదర్శి పోసిన ప్రసాద్, గుబ్బలమ్మ గుడి ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అల్లాడ అరుణ,మేడిశెట్టి వీరబాబు, గన్‌రెడ్డి సన్యాసిరావు తదితర సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ టి యు దశల వారి ఉద్యమ పోరాటంలో భాగంగా చలో విజయవాడ ను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ పిలుపు

**యర్రగొండపాలెం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మూడు దశల ఉద్యమంలో భాగంగా మొదటి దశ తాసిల్దార్లకు మెమోరాండం సమర్పించడమైనది అని మండల అధ్యక్షుడు కె శామ్యూల్ మాట్లాడడమైనది రెండవ దశ జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమమును నిర్వహించడమైనది జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ నాయక్ మాట్లాడడం జరిగింది మూడవ దశ ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని మార్కాపురం జిల్లాలోని ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల మేనిఫెస్టో ఇచ్చిన హామీ అమలు కోరుతూ అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని డిమాండ్




చేయడమైనది 30% ఫిట్మెంట్ తో వెంటనే వేతన కమిషన్ను నియమించాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ లను ప్రకటించాలని సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కేజీబీవీలు గురుకులాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరుచున్నాము మూడో దశ ఉద్యమంలో భాగంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయులను కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్ వై వి సుబ్బారావు శ్రీనివాసులు జీవీ నర్సయ్య ఆత్మనంద ప్రభాకరు సతీష్ కలాం రామ్మోహన్ రావు రవీంద్ర ఎం జె ప్రసాద్ దేవ ప్రసాద్ మురళీ గోపాల్ ఆంజనేయులు శ్రీనివాస్ రెడ్డి జె వెంకటేశ్వర్లు రవీంద్ర తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం అయినది.

# ఘనంగా “చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి



**కాత్రేనికోన ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చెయ్యరు పంచాయితీ ప్రాంగణంలో, పంచాయతీ సర్పంచ్ చెల్లి సురేష్ మరియు మట్ట సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కాత్రేని కోన సబ్ ఇన్స్పెక్టర్ ఐ అవినాష్ మరియు బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ విచ్చేసినారు. అధ్యక్షులు మట్టా శివకుమార్, సుంకర నాగేశ్వరావు, నంద్యాల చంటి మరియు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహానుభావుడైన మరాఠా వీరుడు, దేశనిర్మాత ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభమైంది. అనంతరం అతిథులుగా కాత్రేనికోన సబ్ ఇన్స్పెక్టర్ ఐ అవినాష్ ప్రసంగిస్తూ శివాజీ మహారాజ్ జీవితం, వీరత్వం, పరిపాలనా నైపుణ్యం మరియు ఆయన స్థాపించిన స్వరాజ్య సిద్ధాంతాల గొప్పతనాన్ని వివరించారు. ధర్మరక్షణ, మహిళల గౌరవ పరిరక్షణ, ధైర్యం, స్వాభిమానం మరియు మంచి పాలనకు శివాజీ మహారాజ్ చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. మరొక అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ ప్రసంగిస్తూ యువత శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడుచుకొని దేశ నిర్మాణంలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# నాకు ప్రాణహాని కుటుంబ సభ్యుల నుండే.. మీడియాతో లీలా మాధురి



### రక్షణ కల్పించాలంటూ గోడు వినిపించిన బాధితురాలు

### ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### హోం మంత్రి అనిత న్యాయం చేయాలంటూ వేడుకోలు

**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** నా కుటుంబ సభ్యుల నుండి నా ప్రాణానికి రక్షణ కల్పించాలంటూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన కిలాడి లీలా మాధురి మీడియా ముందు ఆవేదన వెల్లబుచ్చింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా కుటుంబ సభ్యులు నేను ఎంత చెప్పినా వినకుండా ఇష్టం లేని వివాహం బలవంతంగా చేశారని,నా పెళ్లికి ముందే వేరొక వ్యక్తిని నేను ప్రేమించానని,నన్ను పెళ్లి చేసుకున్న దుర్గాప్రసాద్ కు పెళ్ళికి ముందే నాకు ఇష్టం లేదని చెప్పినా వినకుండా నన్ను వివాహం చేసుకున్నాడని తెలిపింది.పెళ్లి జరిగిన తరువాత నన్ను పెళ్లి చేసుకున్న దుర్గాప్రసాద్ నన్ను,మానసికంగా,శారీరకంగా హింసిస్తూ,చంపడానికి ప్రయత్నించాడని ఆవేదన వ్యక్తం చేసింది.తను కట్టిన తాళితో నా మెడకు ఉరి తాడులా బిగించాడని వాపోయింది.తుని సమీపంలో రైల్వే ట్రాక్ దగ్గరకు తీసుకెళ్లి చంపబోయాడని కన్నీటి పర్యంతమైంది.దిక్కు తోచని స్థితిలో ప్రాణ భయంతో నా అంతట నేనే బయటికి వెళ్లిపోయానని,నన్ను ఎవరూ తీసుకెళ్లలేదని మీడియాకి తెలిపింది.నా కుటుంబ సభ్యులు కూడా నన్ను ఇష్టం లేని కాపురం చేయాలని బలవంతం చేస్తున్నారని,దిక్కుతోచని స్థితిలో ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో నాకు,నా ప్రాణానికి రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశానని తెలిపింది.నాకు న్యాయం జరిగేలా చూడాలని హోం మంత్రి అనితని కూడా చేతుల జోడించి ప్రార్థిస్తున్నానంటూ మీడియా ముఖంగా కోరింది.

# కూటమి ప్రభుత్వం వలనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్







**( రేపల్లె నియోజకవర్గఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఫిబ్రవరి 19, అఖండ భూమి న్యూస్):** గ్రామ అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని కావూరు సర్పంచి చెల్లి జ్యోతి రవికుమార్ అన్నారు. గురువారం గ్రామంలో 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి దోగేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. నియోజకవర్గం లో ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నారని డిసి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. గ్రామాల్లోని హరిజనవాడ నుండి జాతీయ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ. ఎం శివకుమార్ కొడాలి శ్రీనివాసరావు, వాసు మాస్టారు కొడాలి రామకృష్ణ,గ్రామ పెద్దలు, పంచాయతీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 570 మందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**( రేపల్లె నియోజకవర్గఇంచార్జ్: సిహెచ్ రాంబాబుచెరుకుపల్లి, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ వైద్యులు డాక్టర్ కొడాలి పాపారావు ,రాజారత్నం దంపతుల జ్ఞాపకార్థం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో మండలంలోని గూడవల్లి కళ్యాణ మండపంలో రెండు రోజులుగా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ శిబిరంలో 18వ తేదీన 280 మందికి, 19 వ తేదీన 29 మందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు కొడాలి కృష్ణకుమార్ గురువారం తెలిపారు. వీరిలో మొత్తం 23 మంది పాజిటివ్ కేసులుగా నమోదైనట్లు ఆయన తెలిపారు. శిబిరంలో వైద్యులు కొడాలి లక్ష్మి, ఆచంట శ్రీనాథ్, ఆచంట శ్రీదేవి ,నాయకులు మల్లాది రామకృష్ణ ,ఎం ఆర్ కే మూర్తి, కొనకాల రవి కిరణ్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 20-02-2026

# గడువు తీరాక అనధికార నిర్మాణాలపై చర్యలు

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

అక్రమ కట్టడాలపై రెడ్ పెయింటింగ్‌తో మార్క్

మిగిలిన 11 వేల నోటీసులు వెంటనే జారీ చేయండి

క్షేత్రస్థాయిలో స్వయంగా అకస్మిక తనిఖీలు చేస్తాం

లిఒత్తిడులకు గురయ్యి తప్పులు చేయొద్దు





**కర్నూలు నగరపాలక సంస్థ ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్) :** నగర పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌యస్), బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (బిపియస్) ల గడువు తీరిన తర్వాత తీసుకునే చర్యలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందికి సూచించారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో ఎల్‌ఆర్‌యస్, బిపియస్ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా పథకాల దరఖాస్తులు, వాటి స్థితి, నోటీసుల జారీ, తదితర ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. పేద, మధ్య తరగతుల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి తప్పులు చేయరాదని స్పష్టం చేశారు. విధుల్లో తాను ఎప్పుడూ తప్పు చేయనని, చేయమని కూడా చెప్పనని, అదే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడులకు లోనై పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిపియస్ పథకం గడువు వచ్చే నెల 11తో ముగుస్తుందని, 20 వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా ఇప్పటివరకు కేవలం 9 వేల నోటీసులే జారీ చేయడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మిగిలిన 11 వేల నోటీసులు జారీ చేయాలని, గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో "బిపియస్-2025" అని స్పష్టంగా గుర్తులు వేయాలని ఆదేశించారు. ఇకపై తాను క్షేత్రస్థాయిలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నోటీసులు జారీ చేయకపోతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌లపై బాధ్యులు చేసి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎల్‌ఆర్‌యస్‌కు సంబంధించి 2,501 దరఖాస్తుల ద్వారా రూ.11.84 కోట్లు, బిపియస్‌కు సంబంధించి 912 దరఖాస్తుల ద్వారా రూ.1.92 కోట్ల నిధులు నగరపాలకకు జమ అయ్యాయని తెలిపారు. అయితే నగర పరిధిలో దాదాపు 360కు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నగర ప్రజలు అనధికార లేఅవుట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణ అవసరాన్ని గ్రహించి చట్టబద్ధత పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

నిర్మాణ పనుల్లో వేగం పెంచండి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్‌డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉగాది నాటికి 10,178 గృహాలను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లక్ష్య సాధనలో భాగంగా వారపు లక్ష్యాలను నిర్దేశించుకుని సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం 374 గృహాలు పూర్తయ్యాయని తెలిపారు. బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ లెవెల్‌లలో ఉన్న గృహాలన్నింటినీ ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద మంజూరైన 2,348 గృహాలలో 584 గృహాలకు గ్రౌండింగ్ పూర్తయ్యిందని, మిగిలిన 1,630 గృహాలకు ఫిబ్రవరి నెలాఖరులోగా శాతం వంద గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చెంచు కాలనీల్లో పియం జన్మన్ పథకం కింద మంజూరైన 556 గృహాలలో 302 గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన 254 గృహాలకు కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరైన 26,609 యూనిట్లలో 12,616 పూర్తి కాగా, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 3,409 యూనిట్లను వేగవంతం చేయాలని, ఇంకా ప్రారంభం కాని 8,679 యూనిట్లకు గ్రౌండింగ్ చేపట్టి మార్చి 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద మంజూరైన 12,715 గృహాలలో 8,112 పూర్తయ్యాయని, మిగిలిన 4,603 గృహాలకు సంబంధించిన ఖాతా వివరాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి పెంపుపై ప్రత్యేక దృష్టి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, ఐగాట్ కర్మయోగి,

డాక్యుమెంటేషన్ అప్లోడ్‌పై కలెక్టర్ జిల్లా కలెక్టర్ సమీక్ష





**నంద్యాల, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు సమగ్రంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ పర్సెప్షన్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, డాక్యుమెంటేషన్ అప్లోడ్, ఐగాట్ కర్మయోగి, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖలకు కేటాయించిన పారామీటర్లలో ప్రజల సంతృప్తి శాతం తక్కువగా ఉన్న అంశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటిస్తూ సమయానికి నాణ్యమైన భోజనం, త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి పారామీటర్‌కు ప్రభుత్వం మార్కులు కేటాయించిన నేపథ్యంలో ఏ అంశంలోనూ నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ ద్వారా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలోని 12 బీసీ సంక్షేమ వసతి గృహాలు, 9 సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో కేటాయించిన 15 పారామీటర్లలో మెరుగుదల తీసుకువస్తే విద్యార్థుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందని తెలిపారు. వసతిగృహాల్లో మెరుగైన వసతులతో పాటు విద్యార్థులకు సమయానికి వేడి భోజనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు, 35 ప్రభుత్వ ఆసుపత్రులు, 28 పాఠశాలలు, 41 రేషన్ దుకాణాలు, 13 బస్ స్టేషన్లలో ప్రజల సంతృప్తి తక్కువగా ఉన్నట్లు నివేదికలు వెల్లడించినందున సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**స్వర్ణాంధ్ర--స్వచ్ఛఆంధ్రపై ప్రత్యేక దృష్టి**


స్వర్ణాంధ్ర--స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "జీరో లిట్టర్ గవర్నెన్స్" పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కార్యాలయంలో 2026 సంవత్సరానికి సంబంధించి మాసానుసార నినాదాలను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాల్లో కంపోస్ట్ పిట్లు త్రవ్వడం, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయడం, వ్యర్థాలను వినియోగదాయక వస్తువులుగా మార్చే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆత్మకూరు, బనగానపల్లె, నంద్యాల బస్ స్టేషన్ల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి, ఈ-హెల్త్ సేవలపై దృష్టి సారించాలని సూచించారు. రైతు బజార్లలో పరిశుభ్రత పాటిస్తూ కంపోస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో గుంతల రహిత రహదారులు ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఈనెల 21వ తేదీన స్వర్ణాంధ్ర--స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**ఐగాట్ కర్మయోగి కోర్సులు, ఈ-డాక్యుమెంటేషన్ అప్ లోడ్ పై చర్యలు తీసుకోండి**

ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్న కోర్సులను ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎఫ్ఎంఎస్ ఐడి కలిగిన ప్రతి ఉద్యోగి కనీసం 40 కోర్సులు పూర్తి చేయాలని, లేకపోతే వార్షిక ఇంక్రిమెంట్లను నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. ఈపిటిఎస్‌కు సంబంధించిన ప్రతి దస్త్రాన్ని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల్లో కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో పురోగతి సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# బ్రహ్మోత్సవాల ముందస్తు సంసిద్ధతలో భాగంగా అహోబిలం ఆలయంలో మాక్ డ్రిల్ నిర్వహణ

ఆళ్లగడ్డ డిఎస్పి కె. ప్రమోద్ ఆధ్వర్యంలో సమగ్ర అత్యవసర సన్నద్ధత ప్రదర్శన





**ఆళ్లగడ్డ/నంద్యాల, ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో త్వరలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల దృష్ట్యా భక్తుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని గురువారం సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆళ్లగడ్డ సబ్-డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య విభాగాలు, ఆలయ సిబ్బంది సమన్వయంతో ఈ అత్యవసర సంసిద్ధత కార్యక్రమం చేపట్టారు. ఈ మాక్ డ్రిల్‌లో అగ్ని ప్రమాదం, తొక్కిసలాట పరిస్థితులు, వ్యక్తిగత భద్రతా ముప్పులు వంటి వివిధ అత్యవసర పరిస్థితులను ప్రతిరూపిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. అనుకోని సంఘటనలు చోటుచేసుకున్న సమయంలో శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి, ఎలాంటి చర్యలు వెంటనే చేపట్టాలి, బాధ్యతలు ఎలా పంచుకోవాలి వంటి అంశాలను ప్రాయోగికంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. అప్రమత్తత, వేగవంతమైన ప్రతిస్పందన, అంతర్-విభాగ సమన్వయం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు వంటి సున్నిత వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే రెస్క్యూ విధానాలను ప్రదర్శించారు. వైద్య బృందాలు ప్రథమ చికిత్స చర్యలను ప్రత్యక్షంగా చూపించి, అత్యవసర పరిస్థితుల్లో బాధితులను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గూఎజ)కు తక్షణంగా తరలించే విధానాలను వివరించాయి. బ్రహ్మోత్సవాల సమయంలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో, వారి రక్షణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిఎస్పి కె. ప్రమోద్ సూచించారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, ఏదైనా అత్యవసర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను పరీక్షించారు. మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంఆర్ఓ శ్రీమతి జ్యోతి రత్న కుమారి, ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ బి.వి. రమణ, టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. యుగంధర్, సబ్-డివిజన్ ఎస్ఐలు, హైవే సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తా

మున్సిపల్ చైర్మన్ బాలమణి హామీ....



**ఆలేరు ఫిబ్రవరి 19.(అఖండభూమి న్యూస్):** పట్టణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేసి, ప్రజల ఆశలను వమ్ము చేయకుండా నిరంతరం ముందుకు సాగుతానని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమని భాస్కర్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో విస్తృతంగా పర్యటించి, ప్రజలను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తూచ తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,వార్డు ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

# కాకినాడ రూరల్ పంచాయితీ సెక్రటరీ 'పిడుగు పాండురంగారావు' అవినీతి సామ్రాజ్యంపై సమగ్ర విచారణ జరపాలి బాధితుల డిమాండ్

కాకినాడ రూరల్ మండలాన్ని ఏలుతున్న పాండు..

రూరల్ గ్రామాల్లో వందల కోట్ల అవినీతి..

ఒకే మండలంలో 18 ఏళ్లుగా తిష్ట: ఒక ప్రభుత్వ అధికారిపై ఇన్ని విజిలెన్స్ కేసులు, కోర్టు కేసులు ఉండి కూడా, ఒకే చోట 18 ఏళ్లుగా కొనసాగడం అనేది ఖచ్చితంగా విచారణార్హమైన అంశం.





**కాకినాడ ఫిబ్రవరి 19 ,(అఖండ భూమి న్యూస్) :** కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట పంచాయితీ కార్యదర్శి పిడుగు పాండురంగారావు సాగిస్తున్న అక్రమాలు, భూ కబ్జాలు మరియు వందల కోట్ల అవినీతిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని రాయుడుపాలెం గ్రామ బాధితులు పాలిక సత్తియ్యమ్మ, పాలిక రమణ, గుబ్బల సత్యవతి డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలిక సత్తియ్యమ్మ, పాలిక రమణ, గుబ్బల సత్యవతి తెలుగు జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావును కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పిడుగు పాండురంగారావు ద్వారా నష్టపోయిన మాకు న్యాయం చెయ్యాలని పెద్దింశెట్టి వెంకటేశ్వరరావును వారు కోరారు. ఇందులో భాగంగా ఈరోజు బాధితులతో కలిసి కాకినాడ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ రాయుడుపాలెం సర్వే నెంబర్ 33లోని పూర్వీకుల భూమిని (1694 గజాలు), అమాయక మహిళలమైన మాకు కేవలం ఒక లక్ష రూపాయలు ఇచ్చి, 35 లక్షల అప్పుగా నమ్మబలికి పక్కా పథకం ప్రకారం తన అనుచరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పాండురంగారావుపై గతంలో తిమ్మాపురం పంచాయితీలో పని చేసినప్పుడు సుమారు 37.67 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ కేసులు ఉన్నాయి. ప్రస్తుతం రమణయ్యపేటలో 60.60 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు ఆర్టికల్ ఆఫ్ ఛార్జ్ (నేరారోపణ పత్రం) నమోదైంది. 2008 నుండి నేటి వరకు (సుమారు 18 ఏళ్లుగా) రాజకీయ పలుకుబడితో కాకినాడ రూరల్ పరిధిలోని ఐదు పంచాయితీల్లోనూ చక్రం తిప్పుతూ, ప్రభుత్వ ఖజానాకు మరియు సామాన్య ప్రజలకు కోట్లాది రూపాయల నష్టం చేకూరుస్తున్నారన్నారు. గౌరవ లోకాయుక్త మరియు హైకోర్టులో కేసులు ఉన్నప్పటికీ, ఉన్నతాధికారులకు ముడుపులు చెల్లిస్తూ విచారణలు జరగకుండా అడ్డుకుంటున్నారని బాధితులు ఆరోపించారు. పిడుగు పాండురంగారావు ఆస్తులపై ఏసీబీ (గూజదీ) విచారణ జరిపించాలని అదేవిధంగా బాధితులైన తమ భూమిని తమకు దక్కేలా చేసి, అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కోరారు. రాజకీయనాయకుల అండతో మాలాంటి సామాన్యులను ఇబ్బంది పెడుతున్న ఇటువంటి అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని బాధితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సారిపల్లి వెంకటరమణ, కలగ శేషుకుమార్, నడే వెంకటరమణ, రేఖా నాగేశ్వరరావు, కర్రి శివ రామకృష్ణ, చింతపల్లి శ్రీను, పాలిక రామ్మోహనరావు, గుత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.


# విజేతలకు బహుమతులను అందజేసిన విద్యాశాఖ అధికారి



**రాజపేట ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నాడు మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ హాజరై మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ నిర్వహణ వలన విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. దేశ భవిష్యత్తు మొత్తం సైన్స్ పై ఆధారపడి ఉందని చెప్పారు. ఈ పోటీలలో మొదటి బహుమతి సాధించిన చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి వివేక్ కళ్యాణ్, రెండవ స్థానంలో రాజపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చిగుళ్ల సాయినిత, మూడవ బహుమతిని మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి ప్రణీతకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు దుడుకు జానయ్య, ఇప్ప సంజీవులు, పలుగుల రాజు, నవీన్, నరసింహా చారి, సత్యానంద్, మాధవి, రాంప్రసాద్, బాలకృష్ణ, యాదయ్య, మధుసూదన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి....





**ఆలేరు ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేటు సమీపంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అయిలీ సందీప్ గౌడ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మహారాష్ట్ర రాష్ట్రంలోని పూణే జిల్లాలో గల జున్నేరు పట్టణ దగ్గరలోని శివనేని కోటలో 1630 సంవత్సరం ఫిబ్రవరి 19న షాహాజీ జిజియాబాయ్ దంపతులకు జన్మించారని తెలిపారు. శివాజీ తల్లి జిజియా బాయ్ మొదటి కొడుకు జన్మించిన తర్వాత పుట్టిన పిల్లలంతా వరుసగా చనిపోవడంతో ఆమె నిత్యం పూజించే దేవత అయిన పార్వతీ పేరునే శివాజీకి పుట్టగానే పెట్టిందని చెప్పారు. పార్వతీ దేవిని శివై అనే పేరుతో వారు పూజిస్తారని అన్నారు. శివై పేరు కలిసేలా శివాజీ అని పేరు పెట్టారని చెప్పారు. శివాజీకి మొదటి గురువు తన తల్లే అని అన్నారు. శివాజీకి ఇతర మహిళలను గౌరవంగా నడిచే విధంగా ఆమె తల్లి తయారు చేసిందని చెప్పారు. తాను పుట్టిన భూమి మీద ప్రజలతో ఎలా ప్రేమగా మసులుకోవాలో చూపిందని అన్నారు. శివాజీ తండ్రి సహజీ ఒక గొప్ప మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన వ్యక్తి, శివాజీ తన తండ్రి దగ్గర నుండి యుద్ధ విన్యాసాలను, విద్యలను, రాజనీతి మెలకువలను, సరికొత్త యుద్ధ తంత్రాలను చిన్న వయసులోనే నేర్చుకున్నారని గుర్తు చేశారు. 16వ సంవత్సరంలోనే కత్తి పట్టడం నేర్చుకొని, ఎన్నో యుద్ధాలలో పోరాడి విజయం సాధించారని కొనియాడారు. యుద్ధ సమయంలో ఎత్తుకు పైఎత్తులు వేయడంలో చత్రపతి శివాజీ మహారాజ్ వీరుడు, ధీరుడు అని అన్నారు. ఆయన పోరాటాల వల్లనే నేడు హిందూ సమాజం గౌరవంగా జీవిస్తుందని కొనియాడారు. దేశంలోని ప్రతి ఇంటిలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీజని బాలమని భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాశికంటి సంపత్, బోట్ల సంపత్, జెట్ట నీరజ సిద్ధులు, యాట శివ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు చిలుకూరి శాంతిరెడ్డి, నంద గంగేష్, చిరిగే శ్రీనివాస్, కళ్లెం రాజు, సుంకరి సృజన్ కుమార్, నరేందర్ రాజు, వినయ్, అనిల్, సాయి కృష్ణ, వినీత్, తదితరులు పాల్గొన్నారు....

# యూరియా కోసం రైతుల తిప్పలు మారాలి




**రాజపేట ఫిబ్రవరి 19. (అఖండభూమి న్యూస్):** రైతులకు యూరియా తిప్పలు తీర్చాలని సిపిఐ జిల్లా నాయకులు చిగుళ్ల లింగం ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యూరియా సమస్యలపై వ్యవసాయ శాఖ అధికారి పద్మజకు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేయడం వలన ఒక్క నిమిషంలోనే మొత్తం బుకింగ్ అయిపోతుందని చెప్పారు. ఎక్కువ భూమి ఉన్నవాళ్లు భూస్వాములకు భూమి సాయం చేయకుండానే యూరియా బుక్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విధానం వల్ల సన్న, చిన్న కారు రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం ఫోన్ సైతం లేదని అలాంటివారు యాప్ లో ఎలా బుక్ చేసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూరియా బుక్ యాప్ ను తొలగించి రైతులకు రైతు వేదికల ద్వారా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మూల పోచయ్య, నాయకులు గణేష్, రాములు, మల్లేశం, రైతులు, తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ఛత్రపతి శివాజీ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకోవాలి

మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి....





**ఆలేరు ఫిబ్రవరి 19.(అఖండభూమి న్యూస్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలో ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆయన స్మారక విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్ల వెంకటరమణ రెడ్డి, కందుల శంకర్, చెక్కిళ రవి, ఉప సర్పంచ్ దంతూరి స్వామి, పల్లె సంతోష్, పెరపు రాములు, కర్రే సతయ్య, కూళ్ల సతయ్య, బండిరాజుల శంకర చార్యులు, బోట్ల సంపత్, గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.....

## ఓటమితో కుంగిపోకుండా, ప్రజా సేవకు ముందుకు రావాలి

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....



**ఆలేరు ఫిబ్రవరి 19. (అఖండ భూమి న్యూస్):** రాజకీయాలలో ఎంతటి వారికైనా గెలుపు ఓటములు సహజమేనని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కొద్ది తేడాతో ఓడిన టిఆర్ఎస్ నాయకులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, మనోధైర్యం కల్పించారు. ఓటమి తర్వాతనే ఎవరికైనా విజయం సొంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓడిన అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు....

## క్రీడలతో శారీరక.. మానసికోల్లాసం : ప్రత్తిపాటి

రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీమంత్రి.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థిదశలోనే కాకుండా యుక్తవయసులోనూ యువత తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని, అందుకు క్రీడలే ప్రధాన మార్గమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు.గురువారం ఆయన పట్టణంలోని సాంబశివనగర్ చెరువురోడ్డులో, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గట్టినేని విజయ సాయి నేతృత్వంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సరదాగా కాసేపు ప్రత్తిపాటి క్రికెట్ ఆడి, ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నేటి యువత సోషల్ మీడియాకు బానిసలు కాకుండా, ఇండోర్ , అవుట్ డోర్ క్రీడలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ టోర్నమెంట్ లో పాల్గొని తమ ఆటతీరు ప్రదర్శించాలని ప్రత్తిపాటి సూచించారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గట్టినేని విజయసాయి పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటిబహుమతిగా రూ.1,00,116లు అందించడానికి ముందుకు రావడం నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి ప్రశంసించారు. కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు గట్టినేని విజయ్ సాయి, జస్టీ కిన్ను, దిలీప్, నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## డియర్ వరం లో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో కల వరం గ్రామంలో 43 లక్షలు సుమారు నిధులతో సీసీ రోడ్డు పనులకు తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ అరక సత్యనారాయణ గురువారం ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో నాతవరం మండలంలో శత శాతం సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందని గ్రామాలలో కూటమి నాయకులు రోడ్లు పర్యవేక్షణ చేసి నాణ్యమైన రోడ్లు వేసే దిశగా పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ డి ఎర్రవరం సర్పంచ్ ఇనుపసప్పల సత్యవతి మండల తెలుగు రైతు ఉపాధ్యక్షులు లాలం రామినాయుడు టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు అప్పలనాయుడు శృంగవరం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ అంకంరెడ్డి రామకృష్ణ చింతం రెడ్డి బెన్నయ్య నాయుడు అంకం రెడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. సీఐ వెంకటరావు

మద్యం సేవించి ఆటో నడిపిన కేసులు డ్రైవర్ కు ఏడు రోజులు జైలుశిక్ష



**మాచవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు ఆటోలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పిడుగురాళ్ల సీఐ వెంకటరావు హెచ్చరించారు ఇటీవల పిడుగురాళ్ల పట్టణంలో మద్యం సేవించి ఆటో నడుపుతున్న వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచాము గురువారం పిడుగురాళ్ల సివిల్ కోర్టు జడ్జి ఆటో డ్రైవర్ కు 7 రోజులు జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఒకప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే ఫైన్ కట్టి తప్పించుకునేవారు కానీ ఈరోజు ఇచ్చిన తీర్పు మందుబాబుల గుండెల్లో వణుకు పుట్టేలా తీర్పు ఉందని ప్రతి ఒక్కరు అంటున్నారు

## సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి




**చిలకలూరిపేట ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం నుంచి పేదల ఆరోగ్య సేవల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు రూ.38.31 లక్షల విలువైన నగదు చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే పేద మధ్య తరగతి వర్గాల వారికి అండగా నిలవడంలో దేశంలో కూటమిప్రభుత్వమే అగ్రస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరూపించకపోతే మీ కాళ్లు పట్టుకుని క్షమాపణ అడుగుతా

-నిరూపిస్తే మీరు దోచిన డబ్బు ప్రభుత్వానికి కడతారా

-నేను సిద్ధం మీరు సిద్ధమా

-జ్యోతుల నెహ్రూ,నవీన్ లకు సవాల్ విసిరిన పాఠంశెట్టి సూర్యచంద్ర



**కిర్లంపూడి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో మీరు చేసిన అవినీతి నిరూపించకపోతే మీ కాళ్లు పట్టుకుని క్షమాపణ అడుగుతాను,నిరూపిస్తే మీరు దోసిన డబ్బు ప్రభుత్వానికి కడతారా అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ లకు నేను సిద్ధం మీరు సిద్ధమా అని జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర సవాల్ విసిరారు.గురువారం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగ్గంపేటలో ఎన్నికల ప్రచార సభలో జగ్గంపేట నియోజకవర్గంలో విపరీతమైన మట్టి ఇసుక తోలకాలు జరిగాయని,అవినీతి అనకొండలుగా మారి ప్రజాధనం దోచుకు తిన్నారని చెప్పడం జరిగిందన్నారు. అవినీతిపై ప్రశ్నించాలని,భయపడకుండా ధైర్యంగా అవినీతి చేసే వారిపై పోరాడి చేసిన అవినీతిని అందరికీ తెలిసే విధంగా ప్రజలందరూ తమ గళం వినిపించాలని తెలిపిన వీడియోని చూపిస్తూ నాటి ప్రభుత్వానికి,నేటి ప్రభుత్వానికి తేడా ఎక్కడ అని జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లను సూర్యచంద్ర ప్రశ్నించారు.ఈ రెండు సంవత్సరాల్లోనూ జగ్గంపేట నియోజకవర్గంలో మట్టి,ఇసుక అక్రమ రవాణాలో 200 కోట్లు పైనే అవినీతి జరిగిందని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని,నిరూపించలేకపోతే జగ్గంపేట నడిబొడ్డున మీరు ఏర్పాటు చేసిన సమావేశంలో నేను మీ కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పి రాజకీయాల నుండి తప్పుకుంటానని, మీరు చేసిన అవినీతి నిరూపించినట్లయితే మీరు దోచుకున్న ప్రజాధనాన్ని ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు.రెవెన్యూ మైనింగ్ డిపార్ట్మెంట్ లతో మామిడాడ, కృష్ణవరం, గండేపల్లి, మురారి, నాయకంపల్లి, ఎన్ టి రాజాపురం, రంపయర్రంపాలెం, వీరలంకపల్లి ,బావాజీపేట, సూదికొండ, వేలంక ఇంకా అనేక గ్రామాలలో మట్టి, ఇసుక ఓవర్ లోడ్ లారీలు ప్రభుత్వ టోల్గేట్ లోకి వెళ్లకుండా బూరుగుపూడి కృష్ణవరం మధ్యలో పోలవరం, పుష్కర కాలువలనుండి రాత్రి పగలు తోలుతున్న మీ పర్సనల్ టోల్గేట్ ఆదాయం, ఏలేరులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గ్రామాలలో ఇసుక తీసిన అన్ని ప్రాంతాలను స్వయంగా చూపించి అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. టైము డేటు ప్లేస్ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నిర్ణయించుకుని తెలియచేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర మీడియా ద్వారా కోరారు.

## మాచవరం పిడుగురాళ్లలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**మాచవరం ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు వెనకడుగు వేయకుండా ముందుకు సాగిన మహావీర చక్రవర్తి చత్రపతి శివాజీ అని హిందూ సంఘాల నాయకులు అన్నారు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని మాచవరం పిడుగురాళ్లలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలో భారీ కేకును ఏర్పాటు చేసి హిందూ కార్యకర్తలకు పంపిణీ చేశారు అలాగే పిడుగురాళ్ల పట్టణంలో చత్రపతి శివాజీ చిత్రపటంతో పట్నంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## గారపాటి స్వామి అస్తమయం





**ఆలమూరు, ఫిబ్రవరి 19(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకులు గారపాటి త్రిమూర్తులు,రాంబాబు ల తండ్రి స్వామి (చినచంటి) (98)గురువారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,రుద్రయ్య చౌదరి, నెక్కంటి ప్రకాష్, గ్రామస్తులు,పలువురు కార్యకర్తలు గారపాటి త్రిమూర్తులు కుటుంబాన్ని పరామర్శించారు.

## సమగ్ర భూసర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.చంద్రయ్య



**బెల్లంపల్లి ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** సమగ్ర భూ సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.చంద్రయ్య తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని తాందూరు మండలం రాంపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను రెవెన్యూ,సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..సమగ్ర భూ సర్వే వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి సర్వే ప్రక్రియ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు సహకరించాలని తెలిపారు. సర్వే పనులను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి, మండల తహసిల్దార్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మరియు 396 వ జయంతి వేడుకలు.




**బెజ్జూర్ ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ 396 వ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే,డా పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ బహుజన చక్రవర్తి సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ ఆత్మకు ప్రతీక అని, యువత వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో మొదటి నావికా దళాన్ని ఏర్పాటు చేసి శత్రు దుర్భేద్యమైన రాజ్యాన్ని స్థాపించారని, విదేశీ దండయాత్రల నుండి భారతదేశాన్ని కాపాడుకోవడం జరిగిందని తెలియజేశారు. ఆరె కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ములే మల్లయ్య, బారె గూడ సర్పంచ్ తేలి బాపు, దుబ్బుల జనార్ధన్, డబ్బుల నారాయణ, రంగయ్య, ఎర్రయ్య, శంకరయ్య, కోల కిష్టయ్య, గూడ రాకేష్, పోరుతేటి వెంకటాచలం, ఎలుకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

పంచాయతీ రాజ్ శాఖ కు ఆదేశాలు జారి చేసిన

జిల్లా కలెక్టర్ కె.హరిత

జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి.





**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీమ్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కే.హరిత మాట్లాడుతు గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో ఆసిఫాబాద్, కెరమెరి, తిర్యాణి మండలాల నూతన సర్పంచ్ లకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక భూమిక ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల బస్సులు అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు చేసుకోవాలని, పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ రూపొందించుకోవాలని, గ్రామాలలో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి అతనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో పనులు పూర్తి చేసి వచ్చే విద్య సంవత్సరానికి వినియోగంలోకి వచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, రిసోర్స్ పర్సన్లు, సర్పంచ్ లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయడమైనదని తెలిపారు.

# ఆరే కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు.

జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి.

**చింతల మానేపల్లి. ఫిబ్రవరి 19 (అఖండ భూమి న్యూస్):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండల కేంద్రంలోని, బస్టాండ్ చౌరస్తా లో ఛత్రపతి శివాజీ మహరాజ్ 396వ జయంతి ఉత్సవాలను మండల అధ్యక్షులు ,టోమ్రే శ్రీనివాస్ అరె కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బస్టాండ్ చౌరాస్తా లోని శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు అదే విదంగా చింతల మానేపల్లి మండలం లోని గాయత్రీ విద్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధర్మ పరిరక్షణలో చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.....



**యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆలోచన విధానం, ఆయన ఆశయాలకు పునరంకితం కావాలని, శివాజీ మహారాజ్** జీవితంలోని , సేవలను ప్రతిబింబించే నినాదాలతో గ్రామంలో ప్రధాన వీదులు, గల్లీ వీదులగుండా ర్యాలీ నిర్వహించారు. చింతల మానేపల్లి గ్రామంలో,గాయత్రీ విద్యాలయంలో ప్రధానోపాధ్యాయులు ఛత్రపతి శివాజీ మహారాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం



ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.అనంతరం శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా,కార్యక్రమానికివిచ్చేసిన వారందరికీ హనుమాన్ ఆలయంలో అన్నదాన వితరణ ఛత్రపతి శివాజీ మహారాజ్ మండల కార్యనిర్వాహక, కమిటీవారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అరె కుల సంఘం నాయకులు,గ్రామస్తులు, పెద్దలు, మహిళలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.